# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 218, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) సోమవారం - 21 - అక్టోబర్ - 2024


## పీవీ సింధుకు మరో ఏడాదిపాటు ఆన్‌డ్యూటీ..

వచ్చే ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఓడీని పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

హైదరాబాద్‌లో ఏపీ ప్రభుత్వం ఆధీనంలో ఉన్న లేక్‌వ్యూ అతిథిగృహంలో ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్నారు



2

## తిరుమలలో శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.54 కోట్లు

తిరమల: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. దేశ, విదేశాల నుంచి వచ్చిన భక్తులతో వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఉన్న 31 కంపార్టుమెంట్లలో 8 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. స్వామివారిని 61,576 మంది భక్తులు దర్శించుకోగా 23,412 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు స్వామివారికి సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ.3.54 కోట్లు ఆదాయం వచ్చిందని వివరించారు.



## కాంగ్రెస్, జేఎంఎం కలిసి 70 స్థానాల్లో పోటీ చేస్తాయి

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి కలిసికట్టుగా పోటీ

రాష్ట్రంలోని 81 స్థానాల్లో.. కాంగ్రెస్, జేఎంఎం పార్టీలు 70 స్థానాల్లో పోటీ



2




## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

- 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చేస్తుందోచ్
- మెగా డీఎస్సీ 2024 నోటిఫికేషన్ మరో 10 రోజుల్లో
- ఎదురు చూస్తున్న నిరుద్యోగుల నిరీక్షణకు ఎట్టకేలకు తెర
- అక్టోబర్ 3 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించిన ఏపీ టెట్ జులై 2024 పరీక్షల ప్రశ్నపత్రాలు, ప్రిలిమినరీ 'కీ'లతోపాటు రెస్పాన్స్ షీట్లను పాఠశాల విద్యాశాఖ విడుదల

## అమరావతి పనుల పునఃప్రారంభం..


# విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం

- సీఆర్‌డీఏ కార్యాలయం పనుల ద్వారా రాజధాని నిర్మాణం పునఃప్రారంభం
- 2017లో రూ.160 కోట్లతో సీఆర్డీఏ ఆఫీస్ నిర్మాణాన్ని ప్రారంభించిన ప్రభుత్వం
- ఈ నెల 16న జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పనుల ప్రారంభంపై ప్రభుత్వం నిర్ణయం
- అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంటుంది...
- 2022లో చేసిన ట్వీట్ ను రీపోస్ట్ చేసిన చంద్రబాబు



వివరాలు 2లో..

అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. తుళ్లూరు మండలం లింగాయపాలెం-ఉద్దండరాయునిపాలెం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. భవన ప్రాంగణంలో మంత్రి నారాయణతో కలిసి చంద్రబాబు పూజా కార్యక్రమం నిర్వహించారు. సీఆర్‌డీఏ కార్యాలయం పనుల ద్వారా రాజధాని నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించింది. రూ.160 కోట్లతో నాడు ఏడు అంతస్తుల్లో కార్యాలయ పనులను సీఆర్డీఏ చేపట్టింది. ఈ నెల 16న జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పనుల ప్రారంభంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఆర్డీఏ ప్రాజెక్ట్ ఆఫీస్ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించింది. మొత్తం 3.62 ఎకరాల విస్తీర్ణంలో జీ ప్లస్ 7 భవనాన్ని 2,42,481 చదరపు అడుగుల విస్తీర్ణంలో






## మూసీ సుందరీకరణపై రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు

- గత 30 ఏండ్ల కింద నిర్మించుకున్న పేదల ఇండ్లను కూల్చాలనుకోవడం ఏమాత్రం న్యాయం కాదు
- అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వమైనా పేద ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం పనిచేయాలి
- ఆ ఆలోచనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపసంహరించుకోవాలి
- మూసీ పరివాహక ప్రాంతంలో అనేక మంది పేద ప్రజలు ఒక్కో ఇటుక పేర్చి, కష్టపడి ఇండ్లు కట్టుకున్నారు

## తెలంగాణ స్కిల్ వర్సిటీకి

# అదానీ ఫౌండేషన్ భారీ విరాళం..

- 100కోట్ల చెక్కు అందజేసిన అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ
- రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలోని బేగరికంచెలో స్కిల్ యూనివర్శిటీ
- యువతకు ట్రైనింగ్ ఇచ్చి ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి అవకాశాలు
- ఏటా లక్ష మందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ యూరివర్శిటీని విస్తరించనున్నారు అధికారులు
- నవంబర్ 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్శిటీలో కోర్సులు ప్రారంభం



వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీకి అదానీ గ్రూప్ ఫౌండేషన్ భారీ విరాళం ప్రకటించింది. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి 100కోట్ల చెక్కు అందజేశారు అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ. తెలంగాణ యువతకు వివిధ రంగాల్లో స్కిల్స్ నేర్పించేందుకు రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలోని బేగరికంచెలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీ నెలకొల్పింది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ఈ వర్శిటీకి శంకుస్థాపన చేశారు. దీని ద్వారా యువతకు ట్రైనింగ్ ఇచ్చి ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్ష మందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ యూరివర్శిటీని విస్తరించనున్నారు అధికారులు.

## మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్




- రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుంది
- రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారు
- ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడు
- మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం

## లిక్కర్, ఇసుక స్కాంలో

# నిండా మునిగారు

- చంద్రబాబు ప్రభుత్వ హాయంలో ప్రజారోగ్య వ్యవస్థ కుప్పకూలిపోయింది
- విజయనగరం జిల్లా గుర్ల మండలంలో అతిసార ప్రబలిన ఘటనలో 11 మంది మరణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతిని వ్యక్తం
- నాణ్యమైన అత్యవసర వైద్యాన్ని అందించడంలో ప్రభుత్వం విఫలం
- దాదాపు 1,800 కోట్ల రూపాయల బకాయిలు గత మార్చి నుంచి పెండింగ్‌లో పెట్టారు



వివరాలు 2లో..

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. విజయనగరం జిల్లా గుర్ల మండలంలో



## 4 నెలల సమయం ఇవ్వండి..

## జూడాలతో బెంగాల్ సీఎం

హైదరాబాద్ : పశ్చిమ బెంగాల్లోని ఆర్జీ కర్ ప్రభుత్వ ఆస్పత్రి ఘటనలో న్యాయం చేకూర్చాలని, తమ డిమాండ్లు నెరవేర్చాలని జూనియర్ వైద్యులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష కొనసాగుతోంది. కాగా ఈ విషయంపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ జూనియర్ వైద్యులు దీక్షను వీడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే.. వైద్యారోగ్య సేవలపై దాని ప్రభావం పడకూడదని ఆమె వ్యాఖ్యానించారు. వైద్యులు తమ ముందుకు తెచ్చిన డిమాండ్లను ఇప్పటికే నెరవేర్చామని, మిగతా వాటి కోసం 3-4 నెలల సమయం ఇవ్వాలని మమత వైద్యులను కోరారు. ఈ విషయంపై చర్చలకు రావాలని మరోసారి జూనియర్ వైద్యులకు పిలుపునిచ్చారు.

## తెలంగాణ కేబినెట్ సమావేశం

# 26వ తేదీకి వాయిదా

- ఈ నెల 23న జరగాల్సిన కేబినెట్ సమావేశం
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం



హైదరాబాద్: ఈ నెల 23న జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం 26వ తేదీకి వాయిదా పడింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. ఈ నెల 26న సాయంత్రం నాలుగు గంటలకు సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని వెల్లడించారు. కేబినెట్ సమావేశం వాయిదా పడటానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ కేబినెట్ సమావేశంలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు, హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత కల్పించడం, రెవెన్యూ చట్టం, మూసీ బాధితుల అంశం, వరద నష్టం, రైతుభరోసా తదితర అంశాలపై చర్చించే అవకాశముంది. ఈ మేరకు వివరాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## పీవీ సింధుకు మరో ఏడాదిపాటు ఆన్‌డ్యూటీ..

అమరావతి: ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఉన్న బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ పీవీ సింధుకు ఆన్ డ్యూటీ సదుపాయాన్ని మరో ఏడాది పొడిగించింది. ఆసియా, కామన్‌వెల్త్ క్రీడలతో పాటు 2025-26లో వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ నిమిత్తం పీవీ సింధుకు ఆన్ డ్యూటీ సదుపాయాన్ని పొడిగించింది. వచ్చే ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఓడీని పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు 2016 ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. దీంతో అప్పటి తెలుగు ప్రభుత్వాలు పీవీ సింధును ఘనంగా సన్మానించడంతో పాటు నజరానా ప్రకటించాయి. గ్రూప్-1 హోదాతో ప్రభుత్వ ఉద్యోగం కూడా ఆఫర్ చేశాయి. అయితే ఏపీలో ప్రభుత్వ ఉద్యోగం చేసేందుకు పీవీ సింధు సుముఖత వ్యక్తం చేశారు. తొలుత విజయవాడ గొల్లపూడిలోని ఏపీ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) కార్యాలయంలో పీవీ సింధు విధుల్లో చేరారు. డిప్యూటీ కలెక్టర్ విధులు, బాధ్యతలపై శిక్షణ తీసుకున్నారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్‌లో ఏపీ ప్రభుత్వం ఆధీనంలో ఉన్న లేక్‌వ్యూ అతిథిగృహంలో ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్నారు.

## కాంగ్రెస్, జేఎంఎం కలిసి
# 70 స్థానాల్లో పోటీ చేస్తాయి

రాంచీ: జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి కలిసికట్టుగా పోటీ చేయనున్నట్లు ఆ రాష్ట్ర సీఎం హేమంత్ సోరెన్ ప్రకటించారు. రాష్ట్రంలోని 81 స్థానాల్లో.. కాంగ్రెస్, జేఎంఎం పార్టీలు 70 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అయితే సీట్ల పంపకం విషయంలో ఇప్పుడే పూర్తి వివరాలను వెల్లడించలేమని, తమ కూటమి పార్టీ ఇప్పుడు తమతో లేదని, వాళ్లు మా వద్దకు వచ్చినప్పుడు, పార్టీ సీట్లను ఫైనలైజ్ చేస్తామని సోరెన్ తెలిపారు. మిగితా 11 స్థానాల కోసం.. ఆర్జేడీ, లెఫ్ట్ పార్టీలతోనూ సీట్ల పంపకం విషయంలో చర్చలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. జార్ఖండ్‌లో రెండు దశల్లో పోలింగ్ జరగనున్నది. నవంబర్ 13వ తేదీన తొలి దశ, 20వ తేదీన రెండో దశ ఎన్నికలు నిర్వహించనున్నారు. నవంబర్ 23వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. గత ఎన్నికల్లో జేఎంఎం 43 స్థానాల్లో, కాంగ్రెస్ 31 స్థానాల్లో పోటీ చేశాయి. ఈసారి జేఎంఎం తమ సీట్ల సంఖ్యను పెంచే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ 2024 నోటిఫికేషన్ మరో 10 రోజుల్లో వచ్చేస్తుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న నిరుద్యోగుల నిరీక్షణకు ఎట్టకేలకు తెర పడనుంది. నవంబరు 3వ తేదీన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ డీఎస్సీ ప్రకటన ద్వారా మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఇప్పటికే కూటమి సర్కార్ ప్రకటించింది కూడా. ప్రస్తుతం జరుగుతున్న 'టెట్' ఆన్‌లైన్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీతో ముగుస్తాయి. అనంతరం టెట్ ఫలితాలను నవంబరు 2న ప్రకటిస్తారు. మెగా డీఎస్సీలో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు 6,371, స్కూల్ అసిస్టెంట్ టీచర్ పోస్టులు 7,725, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ పోస్టులు1,781, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్ పోస్టులు 286, ప్రిన్సిపాల్ పోస్టులు 52, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు 132 వరకు ఉన్నాయి. ఇక ఇప్పటికే టెట్‌లో మంచి స్కోర్ సాధించిన అభ్యర్ధులు సమయం వృద్ధా చేసుకోకుండా డీఎస్సీ ప్రిపరేషన్ ప్రారంభించారు. అధికమంది డీఎస్సీ కోచింగ్ తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇక వేలకు వేలు చెల్లించి కోచింగ్ తీసుకోలేని వారు ఇంటి వద్దనే సొంత ప్రిపరేషన్ ప్రారంభించారు. డీఎస్సీ పరీక్షకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ శిక్షణకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత బోధన, ఉచిత భోజనం, వసతి సౌకర్యాలతోపాటు స్టడీ మెటీరియల్ కూడా ప్రభుత్వం కల్పించనుంది. అనుభవజ్ఞులైన బోధనా సిబ్బందితో ఆయా జిల్లాల్లో మూడు నెలల పాటు ఈ శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ కింది లింక్‌పై క్లిక్ చేసి, దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులకు అక్టోబర్ 21 చివరి తేదీగా నిర్ణయించారు.

వెబ్‌సైట్లో టెట్ ప్రిలిమినరీ 'కీ'..

అక్టోబర్ 3 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించిన ఏపీ టెట్ జులై 2024 పరీక్షల ప్రశ్నపత్రాలు, ప్రిలిమినరీ 'కీ'లతోపాటు రెస్పాన్స్ షీట్లను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. పేపర్ 1ఎ, 1బి పరీక్ష ప్రిలిమినరీ 'కీ'లపై అభ్యంతరాలను అక్టోబర్ 21వ తేదీలోగా ఆన్‌లైన్‌లో తెలియజేయాలి. మిగిలిన పరీక్షలకు సంబంధించిన క్వశ్చన్ పేపర్లు, ఆన్సర్ 'కీ'లు పరీక్ష జరిగిన తర్వాతి రోజుల్లో విడుదల కానున్నాయి. ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో జరుగుతున్న ఈ పరీక్షలు 21వ తేదీతో ముగుస్తున్నాయి. అక్టోబర్ 27న తుది 'కీ' విడుదల చేసి, నవంబర్ 2న ఫలితాలు ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## మూసీ సుందరీకరణపై
## రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు

హైదరాబాద్: కర్వాన్ డివిజన్, కేసరి నగర్ హనుమాన్ టెంపుల్ ప్రాంతంలోని మూసి పరిధిలో పర్యటించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసాడు. మూసీ సుందరీకరణపై రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో అనేక మంది పేద ప్రజలు ఒక్కో ఇటుక పేర్చి, కష్టపడి ఇండ్లు కట్టుకున్నారు. అందుకు ఇక్కడి ప్రజలే సాక్ష్యం. 30 ఏండ్ల కిందటే ఇక్కడ నిర్మించుకున్న ఇండ్లకు కరెంట్ కనెక్షన్లతో పాటు నీటి సదుపాయం, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఓటర్ కార్డులు ఇవ్వడం జరిగింది. అంతేకాదు ప్రభుత్వం ట్యాక్సులు కూడా వసూలు చేస్తోంది. గత 30 ఏండ్ల కింద నిర్మించుకున్న పేదల ఇండ్లను కూల్చాలనుకోవడం ఏమాత్రం న్యాయం కాదు. దీనిపై సీఎం రేవంత్ మానవతాదృక్పథంతో వ్యవహరించాలి. పేద ప్రజల ఇండ్లు కూల్చడం ఏమాత్రం న్యాయం కాదు. అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వమైనా పేద ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం పనిచేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజలకు ఒక్క ఇల్లు కట్టించలేదు. రెక్కాడితే గాని డొక్కాడనటువంటి వేలాది మంది ప్రజలు మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్నారు. నిజాం హయాంలో మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించి మూసీ బ్యూటిఫికేషన్ చేయాలి. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలందరికీ బీజేపీ అండగా ఉంటుంది. ప్రజలు ధైర్యంగా ఉండాలని కోరుతున్నా అని కిషన్ రెడ్డి అన్నారు.

## అమరావతి పనుల పునఃప్రారంభం..
## విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం

మొదటి పేజి తరువాయి

నిర్మించనుంది. భవనం నిర్మాణం కోసం ఇప్పటివరకూ రూ.61.48 కోట్ల ఖర్చుపెట్టింది. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ సిస్టమ్స్, ఇతర వర్క్స్ ఇంకా పూర్తి కావాల్సి ఉన్నాయి. బ్యాలెన్స్ పనుల పూర్తికి రూ.160 కోట్లు ఖర్చు అవుతుందని సీఎం తెలిపారు. నాలుగు నెలల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం అమరావతి అని చంద్రబాబు అన్నారు. ఒక రాష్ట్రం.. ఒకే రాజధాని అని మరోసారి సీఎం తెలిపారు. ఇక వైజాగ్‌ను ఆర్థిక రాజధానిగా చేస్తామన్నారు. అలాగే కర్నూల్‌లో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంటుంది...

: ఏపీ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. సీఎం చంద్రబాబు, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అమరావతి పనుల పూజా కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు ఆసక్తికర ట్వీట్ చేశారు. గతంలో తాను చేసిన ట్వీట్ ను ఆయన ఇవాళ రీపోస్ట్ చేశారు. "ఆంధ్రుల రాజధాని అమరావతే... అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంటుంది... అమరావతే గెలుస్తుంది... ఇదే ఫైనల్" అంటూ చంద్రబాబు 2022 అక్టోబరు 22న ట్వీట్ చేశారు. ఇవాళ ఆ ట్వీట్ ను మరోసారి పంచుకున్న చంద్రబాబు ఆసక్తికరంగా స్పందించారు. "ఏది ఎలా జరగాలని ఉంటే అది జరిగి తీరుతుంది... ఐదేళ్లపాటు నిర్లక్ష్యం చేసినా, ఆశలను తుంచివేసినా... ఇవాళ అమరావళి మళ్లీ నిలబడింది. ఇటుక మీద ఇటుకతో, ఒకరికొకరు అండగా... ప్రజా రాజధాని పునర్ నిర్మాణం జరుపుకుంటోంది. ఇవాళ మన రాజధాని కలను మళ్లీ సాకారం చేసుకుంటున్న శుభతరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెలుపుకుంటున్నాను. ముఖ్యంగా, దమనకాండకు ఎదురొడ్డి నిలిచి, తమ ఉద్యమం ద్వారా రాజధాని కలను సజీవంగా నిలిపిన రైతులు, మహిళలకు అభినందనలు" అంటూ చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## తెలంగాణ స్కిల్ వర్సిటీకి
## అదానీ ఫౌండేషన్ భారీ విరాళం..



అయితే.. ప్రస్తుతం బేగరికంచెలోని గవర్నమెంట్ బిల్డింగ్ పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీలో కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచి ప్రవేశాలు కల్పించేలా ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవంబర్ 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్శిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలు పెట్టి.. క్రమంగా కోర్సులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఈ యూనివర్శిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే.. తాజాగా.. సీఎం రేవంత్‌రెడ్డిని అదానీ గ్రూప్ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీ ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం కలిసింది. తెలంగాణలో ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్శిటీకి అదానీ గ్రూప్ ఫౌండేషన్ నుంచి 100కోట్లు విరాళం ప్రకటించి.. దానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ భేటీలో అదానీ గ్రూప్ ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పాల్గొన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. భారీ విరాళం అందజేసిన అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు.

# మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్




హైదరాబాద్: మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాగోల్‌లోని ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. నాగోల్‌లో దేశంలోనే అతిపెద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించామని చెప్పారు. ఇక్కడ శుద్ధి చేసిన నీళ్లు నల్లగొండ జిల్లాకు పోతాయన్నారు. రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేం లేదన్నారు. ఈ ఎస్టీపీలను సక్రమంగా నడుపుకుంటే చాలన్నారు. మూసీ నది హైదరాబాద్ ఒక వరమని, దానిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలేనని చెప్పారు. హైదరాబాద్‌లో రోజూ 20 కోట్ల లీటర్ల మురికినీరు ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు. దక్షిణాసియాలోనే వంద శాతం మురుగు శుద్ధి చేసే నగరం లేదని వెల్లడించారు. మురుగునీటిని వంద శాతం శుద్ధి చేస్తున్నది ఒక్క హైదరాబాద్‌లోనేనని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే ఈ ఘనతను సాధించామన్నారు. రూ.3,800 కోట్ల ఖర్చుతో ఎస్టీపీల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. నగరంలోని 54 నాలాల నుంచి మూసీలోకి మురికి నీరు వస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఎస్టీపీలను రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో 57.7 కిలోమీటర్లు మూసీ ప్రవహిస్తుందన్నారు. మూసీపై 15 చోట్ల బ్రిడ్జిలను నిర్మించాలని ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు. చారిత్రక, వారసత్వ సంపదను కాపాడుతూ ఆధునికంగా నిర్మించాలని నిర్ణయించామన్నారు. బ్రిడ్జిల నిర్మాణానికి రూ.545 కోట్లు మంజూరు చేశామన్నారు. రోడ్ కం బ్రిడ్జ్ కం చెక్ డ్యాం నిర్మించాలనుకున్నామని చెప్పారు. మూసీపై రూ.10 వేల కోట్లతో భారీ స్కై ఓవర్ నిర్మించాలనుకున్నామని తెలిపారు. ఎంత శుద్ధి చేసినా మూసీ నీళ్లు తాగేవి కాదని చెప్పారు. అందువల్ల కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్లు తేవాలని నిర్ణయించామన్నారు. గోదావరి నుంచి నీళ్లు తెచ్చేందుకు రూ.1100 కోట్లతో ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఆ ప్రాజెక్టుకు గతేడాది మే 18న శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని చెప్పారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తనను మూసీ వద్ద 3 నెలలు ఉండాలని అంటున్నడు.. 60-70 ఏండ్ల నుంచి ప్రజలు ఇక్కడే ఉంటున్నారని తెలుసుకోవాలన్నారు. మూసీ పక్కన తాను మూడు నెలలు కాదు మూడేండ్లు ఉంటానని స్పష్టం చేశారు. మూసీ తనకు చిన్నప్పటి నుంచి తెలుసని, కొత్తగా రేవంత్ చెప్పాల్సింది లేదన్నారు. సోకుల కోసం పేదలను రోడ్డున పడేయొద్దని ముఖ్యమంత్రికి సూచించారు. రేవంత్ తన కుర్చీ కాపాడుకోవడానికి కావాలంటే చందాలిస్తామన్నారు. 2400 కిలోమీటర్ల పొడవైన నమామి గంగే ప్రాజెక్టు కోసం ప్రధాని మోదీ రూ.40 వేల కోట్లు ఖర్చు చేశారని, మూసీ కోసం రేవంత్ కిలోమీటర్‌కు రూ.2700 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. మూసీకి రెండువైపుల రిటెయినింగ్ వాల్ కట్టాలని సూచించారు. మూసీ మీద ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలని చెప్పారు. అంతకంటే కొత్తగా రేవంత్ రెడ్డి చేయాల్సిందేమీ లేదన్నారు. మూసీ బాధితులకు తామంతా అండగా నిలబడతామని చెప్పారు. మూసీ ప్రాజెక్టుకు డీపీఆర్ లేకుండానే ఇండ్లెందుకు కూలగొడుతున్నారని ప్రశ్నించారు. ఇండ్లు ఖాళీ చేయాలని అధికారులు అడిగితే నిలదీయాలని ప్రజలకు సూచించారు. మూసీ పేరుతో జరుగుతున్న లూటీకి చరమగీతం పాడాలన్నారు. నాలా అభివృద్ధి పనుల వల్ల గతంలో మునిగిన కాలనీలు ఇప్పుడు సురక్షితంగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి గ్రాఫిక్స్ మాయాజాలానికి మీడిగా ఆగం కావొద్దన్నారు. మూసీలోని మురికి నీరు ఎస్టీపీలో ఎలా శుభ్రం అవుతుందో కేటీఆర్ చూపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీవరేజ్ ప్లాంట్ల ఏర్పాటును కేటీఆర్ చేపట్టారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. రూ.3800 కోట్లతో 31 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టామని వెల్లడించారు. స్వచ్ఛమైన నీరు మూసీలోకి వదలాలని ఈ ఎస్టీపీలను నిర్మిస్తున్నామని తెలిపారు. మూసీపై 15 బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని భావించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మూసీ ప్రాజెక్టుపై డీపీఆర్ లేదని, ఎస్టిమేషన్ లేదని విమర్శించారు. ప్రజలకు ఇబ్బంది పెట్టే చర్యలకు పాల్పడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మూసీ పరివాహక ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

# లిక్కర్, ఇసుక స్కాంలో నిండా మునిగారు



విజయనగరం జిల్లా గుర్ల మండలంలో అతిసార ప్రబలిన ఘటనలో 11 మంది మరణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ హాయంలో ప్రజారోగ్య వ్యవస్థ కుప్పకూలిపోయిందని ఆరోపించారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ- విజయనగరం జిల్లాలో సంభవించిన అతిసార మరణాలేనని అన్నారు. 11 మంది మరణించినా, వందల సంఖ్యలో బాధితులు ఉన్నా చంద్రబాబు ప్రభుత్వం నిద్ర వీడట్లేదంటూ జగన్ మండిపడ్డారు. గుర్ల మండలానికి సమీపంలోనే విజయనగరం, విశాఖపట్నంల్లో మంచి ఆసుపత్రులు ఉన్నప్పటికీ స్థానిక పాఠశాలలో బెంచీల మీద అతిసారా బాధితులకు చికిత్స అందించడం దారుణమని ధ్వజమెత్తారు. నాణ్యమైన అత్యవసర వైద్యాన్ని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, లిక్కర్, ఇసుక స్కాంలల్లో నిండా మునిగిపోయిన ప్రభుత్వ పెద్దలు ప్రజల కష్టాలను గాలికి వదిలేశారంటూ జగన్ విమర్శించారు. ఇప్పటికే 104, 108 వ్యవస్థలు దెబ్బతిన్నాయని, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత సిబ్బందికి సరిగ్గా జీతాలు కూడా అందట్లేదని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ నిర్వీర్యం అయిపోయిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 1,800 కోట్ల రూపాయల బకాయిలు గత మార్చి నుంచి పెండింగ్‌లో పెట్టారని అన్నారు. ఆరోగ్య ఆసరాను పూర్తిగా ఎత్తివేశారని, జీరో వేకెన్సీ పాలసీకి మంగళం పాడారని విమర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్పెషలిస్టు డాక్టర్లను తీసివేశారని, విలేజ్ క్లినిక్స్, పీహెచ్‌సీలను నాశనం చేశారని అన్నారు. చంద్రబాబు పాలనలో ఫ్యామిలీ డాక్టర్ ఊసే లేకుండా పోయిందని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాడు-నేడు పనులు నిలిచిపోయాయని, కొత్త మెడికల్ కాలేజీలను అస్తవ్యస్తం చేశారని, కుంభకోణాలకు పాల్పడుతూ వాటిని అమ్మడానికి ప్రభుత్వ పెద్దలు సిద్ధమౌతున్నారని చెప్పారు. కొత్త మెడికల్ కాలేజీలను తన వారికి కట్టబెట్టడానికి చంద్రబాబు వాటిని ప్రైవేటుపరం చేస్తోన్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పులు ప్రజల ప్రాణాల మీదకు వస్తోన్నాయని అన్నారు. ఇప్పటికైనా తక్షణ చర్యలు తీసుకోవాలని, డయేరియా బాధిత గ్రామాల్లో నాణ్యమైన వైద్యం, మంచినీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జగన్ డిమాండ్ చేశారు.

# 420లకు నా విజన్ అర్థంకాదు: సీఎం చంద్రబాబు



అమరావతి: గత ఐదేళ్లుగా మూలనపడిన రాజధాని అమరావతి పనులు నేడు మళ్లీ పట్టాలెక్కాయి. సీఆర్డీయే కార్యాలయ పనులకు ప్రారంభోత్సవం చేయడం ద్వారా సీఎం చంద్రబాబు అమరావతి పునర్ నిర్మాణానికి నేడు తెరలేపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమరావతి రాజధానికి మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేశామని వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామని వెల్లడించారు. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి చేసి 420 అన్నారు... కానీ విమర్శించిన వాళ్లే 420 లు అయ్యారని ఎద్దేవా చేశారు. "నా విజన్ ఏంటో 420 లకు అర్థం కాదు... తెలీదు. ప్రపంచంలోనే తెలుగువారు అగ్రగామిగా ఉండాలన్నది నా ధ్యేయం. మీ ఆదాయాలు పెంచుతాం. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. ఒకప్పుడు థింక్ గ్లోబల్...యాక్ట్ లోకల్ అనే నినాదం ఉండేది. ఇప్పుడు థింగ్ గ్లోబల్...యాక్ట్ గ్లోబల్ గా ఉండాలి" అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

లక్ష కోట్లు ఖర్చు అంటూ తప్పుడు ప్రచారం

రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు అవుతాయని... తమ వద్ద డబ్బులేదని ఐదేళ్లపాటు కాలయాపన చేశారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ మోడల్ సిటీ అని గతంలోనే చెప్పా. హైదరాబాద్ లో కూడా డబ్బులు ఖర్చు పెట్టలేదు...భూమి ఇచ్చి నీళ్లు ఇచ్చాం. దీంతో అక్కడ సంపద సృష్టి జరిగింది. ప్రభుత్వ డబ్బు అవసరం లేకుండా అమరావతి అభివృద్ధి చేస్తాం. అమరావతిని పట్టుకుని శ్మశానం, ఎడారి, మునిగిపోయిందని మాట్లాడుతున్నారు. వర్షాలకు చెన్నై, హైదరాబాద్ లో నీళ్లొచ్చాయి. బెంగళూరులో జగన్ కట్టుకున్న యలహంక ప్యాలెస్ లోకి నీళ్లు వచ్చాయి. ఒకరు చెడిపోవాలని కోరుకుంటే భగవంతుడు కూడా క్షమించడు.

పనులు జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి

అమరావతిలో నిర్మాణ పనులు జెడ్ స్పీడ్ గా జరుగుతున్నాయి. అమరావతిలో గ్రీన్ ఎనర్జీ మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. ఈవీ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. వాకింగ్ ట్రాక్, సైకిలింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేస్తాం. రాజధానిలో తలపెట్టిన పనులన్నీ మూడేళ్లలో పూర్తి కావాలి. ప్రజలు గెలవాలి...రాష్ట్రం అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చా.

సుందర నగరంగా అమరావతి నిర్మాణం

1,631 రోజులు పాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు. విధ్వంసం పోయింది... నిర్మాణం ప్రారంభమైంది. విధ్వంసం శాశ్వతం కాదు... అరాచకం శాశ్వతం కాదు... మనం చేసే మంచి పనులే శాశ్వతం. అమరావతిలో గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7 వేల కోట్లు అదనంగా భారం పడుతోంది. రూ.52 వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15 వేల కోట్లు అందించేందుకు ముందుకొచ్చింది. దేశంలో ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్నది నా కల. కష్టాలు చూసి పారిపోయేవాడిని కాదు.

# భారతీయ సినిమాపై చిరంజీవి చెరగని ముద్ర..

### ఇటీవల మెగాస్టార్‌కు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో చోటు
### ఈ నేపథ్యంలో తన అధికారిక పేజీలో మెగాస్టార్‌పై ప్రత్యేక కథనం
### ఇందులో ఆయన సినీ కెరీర్ హైలైట్స్, దాతృత్వం, సామాజిక సేవల ప్రస్తావన




హైదరాబాద్: ఇటీవల మెగాస్టార్ చిరంజీవి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారతీయ సినిమాపై చిరంజీవి చెరగని ముద్ర వేశారంటూ గిన్నిస్ వరల్డ్ రికార్డు అధికారిక పేజీలో మెగాస్టార్‌పై ఓ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత విజయవంతమైన నటుడిగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్ పొందారు. చిరంజీవి తన అద్భుతమైన సినీ కెరీర్‌లో 143 సినిమాలు, 537 పాటల్లో విభిన్న నృత్యాలతో ఆకట్టుకున్నారని ప్రశంసించడం జరిగింది. 'మెగాస్టార్' అని పిలువబడే ఈ నటుడు తనదైన అసాధారణమైన ప్రతిభతో 46 ఏళ్లకు పైగా సినీ కెరీర్‌ను ఆస్వాదిస్తున్నారు. సినిమాలపై చిరంజీవి ప్రభావం ఆయనను భారతీయ సినిమాకు ఒక చిహ్నంగా మార్చిందని కథనంలో పేర్కొన్నారు.

కెరీర్ హైలైట్స్

1977లో పునాదిరాళ్లు, ప్రాణం ఖరీదు చిత్రాలతో చిరంజీవి సినీ ప్రయాణం మొదలైంది. ఆయన తన ఆన్-స్క్రీన్ చరిష్మా, కామిక్ టైమింగ్, డ్యాన్స్‌పై కమాండ్‌తో ప్రేక్షకులను అలరించారు. దాంతో చిరుకు స్టార్‌డమ్ ఏర్పడి, ఏకంగా 'మెగాస్టార్' అనే బిరుదును సంపాదించిపెట్టింది. ఆయన రెండు తెలుగు రాష్ట్రాలకు ఇష్టమైన వ్యక్తి అయ్యారు. కోట్లాది మంది అభిమానులకు అన్నయ్య అయ్యారు. చిరంజీవి నటనా నైపుణ్యం మూడు నంది అవార్డులు, ఉత్తమ నటుడిగా ఏడు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు తెచ్చిపెట్టింది. అలాగే 1988లో రుద్రవీణ చిత్రానికి గాను నర్గీస్ దత్ అవార్డుతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులు చిరును వరించాయి. 2007లో భారతదేశపు మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్ అందుకున్నారు. అలాగే 2024లో రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ ఆయన కీర్తికిరీటంలో చేరింది.

దాతృత్వం, సామాజిక సేవ

చిరంజీవి సినిమా రంగానికే పరిమితం కాలేదు. సామాజిక సేవలోనూ ముందున్నారు. 1998లో రక్తం, నేత్రదానంపై దృష్టి సారించి చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ (సీసీటీ)ని స్థాపించారు. ట్రస్ట్ 1 మిలియన్ యూనిట్ల రక్తాన్ని సేకరించి అత్యవసర పరిస్థితుల్లో ఎందరినో ఆదుకుంది. అలాగే 10,000 కార్నియల్ ట్రాన్స్‌ప్లాంట్‌లను సులభతరం చేయడంలో కీలకపాత్ర పోషించింది. 2004 సునామీ, వివిధ తుఫానులతో సహా ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా చిరంజీవి విరాళాలు ఇవ్వడం, సహాయ చర్యలలో ముందున్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఆయన మానవతాదృక్పథం మరోసారి బయటపడింది. 2020లో తెలుగు చిత్ర పరిశ్రమలో 15,000 మందికి పైగా రోజువారీ వేతన కార్మికులకు మద్దతుగా, వారికి నెలల తరబడి అవసరమైన నిత్యావసర సామాగ్రిని అందించడానికి ఏకంగా కరోనా క్రైసిస్ ఛారిటీ (సీసీసీ)ని ప్రారంభించారు. 2021లో కరోనా మహమ్మారి విజృంభణతో విలవిల్లాడిన బాధితులకు సహాయం చేయడానికి తెలుగు రాష్ట్రాలలో 42 ఆక్సిజన్ బ్యాంకులను కూడా ఏర్పాటు చేశారు. బాలకార్మిక నిర్మూలన, హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన, పోలియో వ్యాక్సినేషన్ కోసం చిరంజీవి చేసిన ప్రచారాలు సమాజ శ్రేయస్సు పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని తెలియజేస్తాయి. సినిమా, దాతృత్వం, ప్రజాసేవకు చిరంజీవి చేసిన అసమానమైన సహకారాలు భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందికి స్ఫూర్తినిస్తూనే ఉంటాయని గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ తన కథనంలో రాసుకొచ్చింది.

# రోడ్డుకు ఇరువైపులా పిచ్చి ముక్కలను తొలగించిన సర్పంచ్ వరలక్ష్మి సీతారామయ్య

## ఉత్తరాంధ్ర బీసీ సంఘం అధ్యక్షులు కృష్ణంనాయుడు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం, కేంద్రమైన. నాయుడుపాలెం పంచాయితీ పరిధిలో గల శివారు గ్రామాలలో నాయుడుపాలెం జంక్షన్ నుండి మెట్టపాలెం,పల్లివానిపాలెం, హస్తినాపురం గంగునాయుడుపాలెం గ్రామాల వరకు రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు,ముళ్లా చెట్లు వేపుగా పెరగడంతో ఆ రోడ్డు మార్గంలో ప్రయాణించే ద్విచక్ర వాహన దారులు ప్రయాణించాలంటే చాలా ఇబ్బందులు పడేవారు ఎప్పుడూ ఏ వాహనం ప్రమాదం జరుగుతోందని ద్విచక్ర వాహన దారులు భయభ్రాంతులకు గురైవారు ఈ విషయాన్ని స్థానిక ప్రజలు నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య , ఉత్తరాంధ్ర బీసీ సంఘం అధ్యక్షులు కూండ్రపు కృషం నాయుడు దృష్టికి తీసుకు రావడంతో తక్షణమే ఆదివారం స్థానిక సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య జెసిబి సహాయంతో రోడ్డు కు ఇరువైపులా వేపుగా పెరిగిన పిచ్చి ముక్కలను,ముళ్లా చెట్లను తొలగించారు ఈ కార్యక్రమంలో , కన్నూరు తాతబాబు,కూండ్రపు బుజ్జి,కూండ్రపు నాని,దేవుడు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# డ్రైవర్ల సంక్షేమ కోసం చర్యలు చేపట్టకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తాం : సిఐటియు




నంద్యాల, మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్ ): రెండో రోజు జరిగిన రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ లో ట్రాన్స్పోర్ట్ కార్మికుల పైన భారాలు ప్రభుత్వాల విధానాల అనే అంశం పైన వివరించడం జరిగింది అనంతరం ఆటో అండ్ ట్రాలీ, ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ యూనియన్, %సూ×=ఔఖీ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేసిన దాఖలాలు లేవని, డ్రైవర్ల సంక్షేమానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆలోచన చేయడం లేదని, కేరళ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ బోర్డును ప్రతి రాష్ట్రం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఇటీవల జూలై 1 నుండి ప్రవేశపెట్టిన భారత న్యాయ సంహిత చట్టం 106(1)(2) లను వెంటనే రద్దు చేయాలి. ఎందుకంటే డ్రైవర్లు స్టీరింగ్ పట్టుకుంటే జైల్లోకి వెళ్లాల్సిందే అనేవిధంగా చట్టం చేయటం చాలా దుర్మార్గమైనదని కుటుంబాన్ని పోషించుకోవడం కోసం ప్రభుత్వాలు ఏమాత్రం సహాయం చేయకుండా ఎలాగోలా తన శక్తి మేర కుటుంబాన్ని బతికించుకోవడం కోసం డ్రైవర్గా అవతారం ఎత్తితే అక్కడినుంచి డైరెక్ట్ గా జైలుకు వెళ్లే విధంగా చట్టం తీసుకురావడం దుర్మార్గమని, రాబోయే కాలంలో ఈ ప్రభుత్వం డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని, ప్రతి 50 కిలోమీటర్లకు విశ్రాంతి తీసుకోవడం కోసం విశ్రాంతి భవనాలను ఏర్పాటు చేయాలని, డ్రైవర్లకు కనీసం వేతనం అమలయ్యేలా ప్రభుత్వం యజమానులపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. రాబోయే కాలంలో డ్రైవర్లను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటం నిర్వహించి డ్రైవర్ల జీవితాలతో చెలగాడ మాడే ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని గతంలో రైతుల పోరాటం ఏ విధమైన ఉధృతికి దారితీసిందో ఆస్ఫూర్తితో పోరాటాలు సాగించాలని ,రైతు దేశానికి వెన్నెముక అని ఏ విధంగా అంటామో ఖజానా లో ట్రాన్స్పోర్ట్ రంగం ప్రభుత్వానికి వెన్నెముక లాంటిదని ఇటువంటి రంగాన్ని నిర్వీర్యం చేస్తే ప్రభుత్వం పాలన సాగించడం కష్టమవుతుందని, డ్రైవర్లు అంత ఏకమై ఆందోళనల కు పూనుకుంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఏర్పడుతుందని, ప్రభుత్వం పునరాలోచించు కోవాలని హెచ్చరించారు భారత న్యాయ సంహిత చట్టం 106(1),2 లను రద్దు చేసేంతవరకు రాబోయే కాలంలో ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కావున వర్క్ షాప్ లో తీసుకున్న నిర్ణయాల్లో డ్రైవర్లంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.లోఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ శివాజీ , సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.ఏసురత్నం, ఏ.నాగరాజు, ఆటో వర్కర్స్ యూనియన్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మణ్, లారీ మోటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఎల్లయ్య, నాయకులు వీరసేన, %సూ×=ఔఖీ% రాష్ట్ర నాయకులు జి శ్రీనివాసరావు,పోలినాయుడు,సురేష్ ,హరిపోతరాజు, ఆటో వర్కర్స్ యూనియన్ కర్నూలు జిల్లా కార్యదర్శి కే ప్రభాకర్, జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం పట్టణ నాయకులు జైలాన్ , వీరితోపాటు ఆటో యూనియన్ నాయకులు నరసింహ, జమాల్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల, మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నందు 7 లక్షల 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని,అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 11 మంది బాధిత కుటుంబ సభ్యులకు వచ్చిన 7 లక్షల 60 వేల రూపాయలను చెక్కుల రూపంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో 21 వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి , తిమ్మయ్య , పోలూరు జోజి రెడ్డి , జైచంద్ర రెడ్డి , మా భాష , అయ్యలూరు మాజీ సర్పంచ్ త్రిలింగేశ్వర్ రెడ్డి , రాయమాల్ పురం కాశన్న , అమర్నాథ్ రెడ్డి , 7 వార్డ్ ఇంచార్జ్ సైలాబ్ , గఫార్ , సద్దాం , 8 వార్డు ఇన్చార్జ్ ఉప్పరి సురేష్ కుమార్ , 29వ వార్డు ఇంచార్జ్ మంజుల సుబ్బరాయుడు , నాగరాజు , రామకృష్ణ , యాలూరు గంగుల వెంకటరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.


## మల్లెల వారి వివాహ మహోత్సవ కార్యక్రమం

## హాజరైన తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త గూడూరి ఎరిక్షన్ బాబు



పుల్లలచెరువు, మండల్ రిపోర్టర్ - లక్ష్మణ్ (శుభోదయం న్యూస్): పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామంలో మల్లెల వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకి. మల్లెల కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికిన్నారు, ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు. పయ్యావుల ప్రసాద్. కాకర్ల కోటయ్య. శనగ నారాయణరెడ్డి. బి సుబ్బారెడ్డి. మరికొందరు నాయకులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తూ ప్రమాదకరంగా మారిన రహదారి




యర్రగొండపాలెం, రిపోర్టర్ - నారయణ, (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం నుండి వినుకొండకు వెళ్లే రహదారి ఈ రహదారి అంటేనే ప్రజలు హడలి పోతున్నారు. గత ఐదేళ్ళ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కనీస మరమ్మత్తులు చేపట్టిన పాపన పోలేదు, దాంతో రహదారి చెరువుగా మారి అత్యంత ప్రమాదకరంగా తయారైంది. దీంతో ఈ రహదారి వెంట వెళ్ళలంటేనే ప్రజలు భయపడి పోతున్నారు.రహదారి దాపులోని కాలనీ ప్రజల ఇబ్బంది వర్ణణాతీతంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. వర్షం వస్తే చాలు పట్టణంలోని చెంచుపాములకాలనీ డ్రైనేజ్ నీళ్ళు పొంగి వినుకొండరోడ్డులోని రోడ్డుమీదకు చెరుతుందని దాంతో రాత్రి వేళలో వచ్చే ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది.ఎక్కడ ఏ గుంత ఉందో తెలియని పరిస్థితి, పైగా భయనక దుర్గంధం తో ముక్కుపుటలు అధిరిపోయేల ఉందని వాపోతున్నారు , గత ప్రభుత్వంలో డబల్ రోడ్డు శాంక్షన్ అయిందని చెప్పి హంగామాలు చేసారని కానీ ఇంత వరకు ఏమీ లేదు.అధికారులు స్పందించి వెంటనే రోడ్డు వేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేనివి

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



ఏపీ స్టేట్ బ్యూరో - కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): పోలీసు అమరవీరుల సంస్మరణార్థం అక్టోబరు 21 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపడుతున్నామన్న జిల్లా ఎస్పీ...విధి నిర్వహణలో మరణించిన పోలీసు అమర వీరులను స్మరించుకొంటూ అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని, అదే విధంగా అక్టోబరు 21 నుండి 31 వరకు పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అక్టోబరు 20న తెలిపారు.శాంతియుత సమాజం కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం కోల్పోవడం వారి త్యాగ నిరతికి నిదర్శనమన్నారు. నేడు మన మధ్య వారు భౌతికంగా లేకపోయినప్పటికీ, వారి త్యాగాలను మరువలేమన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకొంటూ అక్టోబరు 21న జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణంలో గల 'స్మృతి వనం'లో విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించనున్నామన్నారు. పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ స్మృతి పరేడ్ నిర్వహించి, ర్యాలీ చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొంటారన్నారు.అక్టోబరు 21 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ సినిమా థియేటర్లలో పోలీసు ఇమేజ్ను రెట్టింపు చేసే విధంగా గుర్తింపు పొందిన సినిమాలను, వీడియో క్లిప్స్ ను ప్రదర్శించేందుకు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించామన్నారు.అక్టోబరు 22 నుండి 30 మధ్య జిల్లా పోలీసుశాఖలో పని చేస్తూ, విధి నిర్వహణలో మరణించిన పోలీసు అమరవీరుల స్వస్థలాలలను, వారు చదువుకున్న పాఠశాలలను పోలీసు అధికారులు, సిబ్బంది సందర్శించి, పోలీసుశాఖకు వారు అందించిన సేవలను వివరిస్తామన్నారు.అక్టోబరు 26, 27 తేదీల్లో జిల్లా కేంద్రం మరియు బొబ్బిలి, చీపురుపల్లి సబ్ డివిజన్లో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని నిర్వహించి, పోలీసులు విధి నిర్వహణలో వినియోగించే వివిధ ఆయుధాలు, టెక్నాలజీ, నేర పరిశోధనలో డాగ్స్ ను ఏవిధంగా వినియోగిస్తారన్న అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు.అక్టోబరు 24 నుండి 27 వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లోను, జిల్లా కేంద్రంలోను 'రోల్ ఆఫ్ యూత్ ఇన్ ప్రివిన్షన్ ఆఫ్ సైబరు క్రైం' అన్న అంశం మీద వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తామన్నారు.అక్టోబరు 28న పోలీసు కార్యాలయ ప్రాంగణంలో మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు కుటుంబాలు, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొని, వైద్య సేవలు పొందవచ్చునన్నారు. అదే విధంగా పోలీసు సిబ్బంది, అధికారులు రక్తదానం చేసి, ప్రమాదాలు, శస్త్ర చికిత్సలకు గాయపడి, అత్యవసర వైద్య చికిత్సకు అవసరమైన రక్తంను సరఫరా చేసేందుకు రక్త నిధులకు అందజేయనున్నామన్నారు.అక్టోబరు 29న జిల్లా వ్యాప్తంగా విజయనగరం, బొబ్బిలి, చీపురుపల్లి సబ్ డివిజన్స్ పరిధిలోని కళాశాలలు, పాఠశాల్లో "పోలీసుల త్యాగాలు" అన్న అంశం మీద సెమినార్స్ నిర్వహించనున్నాని జిల్లా ఎస్పీ తెలిపారు.అక్టోబరు 30న ఉదయం జిల్లా కేంద్రంలో ప్రజల్లో జాతీయ సమైఖ్యతను పెంపొందించేందకు 'యూనిటీరన్' నిర్వహిస్తామన్నారు. ఈ యూనిటీ రన్ లో ప్రజలు, యువత, పోలీసులు భాగస్వామ్యులవుతారన్నారు. అదేవిధంగా సాయంత్రం పట్టణంలోని మూడు లాంతర్లు నుండి కోట జంక్షను వరకు 'క్యాండిల్ ర్యాలీ' నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన 68వ రాష్ట్ర స్థాయి యస్.జి.యఫ్ అండర్ -17 ఫెన్సింగ్ బాల బాలికల క్రీడలు



నంద్యాల, మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్ ): విద్య శాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు 68 వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 బాల బాలికల ఫెన్సింగ్ క్రీడలు నంద్యాల పట్టణంలో ని స్థానిక పద్మావతి నగర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియం లో ఈ రోజు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



ముఖ్య అతిథులుగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. నంద్యాల జిల్లా విద్యా శాఖ అధికారి సుధాకర్ రెడ్డి సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమము నంద్యాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఉర్దూ డి.ఐ హాసముద్దీన్ నంద్యాల యం.ఈ.ఓ బ్రహ్మం నాయక్, మహానంది ఎంఈఓ రామసుబ్బయ్య ,సిరివెళ్ల ఎమ్ఈఓ శంకర్ ప్రసాద్, కోవెలకుంట్ల ఎంఈఓ వెంకట్రామిరెడ్డి, ఉయ్యాలవాడ ఎంఈఓ రఘురామిరెడ్డి, దొర్నిపాడు ఎంఈఓ మనోహర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ అనుదీప్ ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్ హాజరయ్యారు. 13 జిల్లాల నుండి సుమారు 350 మంది క్రీడాకారులు 50 మంది క్రీడాధికారులు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో క్రీడలను చాలా అభివృద్ధి చేశామని ప్రస్తుతం కూడా నంద్యాల పట్టణంలో కూడా క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని, క్రీడాకారులకు వసతులు సమకూరుస్తామని తెలియజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ హయాంలో క్రీడాకారులకు మంచి గుర్తింపునిస్తామన్నారు . 13 జిల్లాల నుంచి క్రీడాకారులు నంద్యాలకు రావడం చాలా సంతోషంగా ఉందని ఈ రాష్ట్రస్థాయి పోటీలకు నంద్యాల ఆతిథ్యం వహించడం సంతోషం అన్నారు . క్రీడాకారులు అందరూ బాగా ఆడాలన్నారు ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ... జిల్లా విద్యా శాఖ అధికారి మాట్లాడుతూ క్రీడల విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అనంతరం నంద్యాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఎన్ఎండి ఫిరోజ్ ని జిల్లా విద్యాశాఖ అధికారి మరియు వ్యాయామ ఉపాధ్యాయులు డి.యస్.ఏ సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి గిడ్డయ్య, ఏపీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏపీ రెడ్డి ,నంద్యాల జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్ర, నాగరాజు పి.ఈ.టి మరియు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సంఘం కార్యదర్శి రవికుమార్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఫెన్సింగ్ కోచ్ లు మహేష్,లక్ష్మణ్ వ్యాయామ ఉపాధ్యాయులు శివ కుమార్,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృతంగా దాడులు





నంద్యాల, మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్ ): శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో నేర నివారణ,శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి ఉంచి కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సంధర్భంగా పాణ్యం ఇన్స్పెక్టర్ వి. కిరణ్ కుమార్ రెడ్డి,గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ సీసీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో టీం సిబ్బంది స్థానిక పోలీసులు బృందాలుగా ఏర్పడి నేడు తెల్లవారుజామున నంద్యాల సబ్ డివిజన్ పాణ్యం సర్కిల్ గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన పెసరవాయి నందు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామాలలో ప్రశాంతత నెలకొల్పే విధంగా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని వాటికి గ్రామస్తులు సహకరించాలని, మీరు గొడవలకు,అల్లర్లకు పోకుండా శాంతియుతంగా జీవనం సాగించాలని, ఏదైనా అనుకోని సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాణ్యం ఇన్స్పెక్టర్ గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ పాటు %ు=%  టీం సిబ్బంది స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## ఉప్పర్లపల్లిలో సిసి రోడ్డుకు భూమి పూజ



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోని ఉప్పర్ల పల్లిలో ఆదివారం పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు సిసి రోడ్లకు రోడ్డుకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్లె పండుగ సందర్భంగా గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడం హర్షించ తగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ హేమ సుందర్,ఈ సి ప్రదీప్ కుమార్,టీడీపీ నాయకులు శ్రీనివాసులు గౌడ్,అప్పా వేణు గోపాల్,అప్పా వెంకటేష్ టీడీపీ నాయకులు, ప్రతాప్ యాదవ్, వెంకటరాముడు చౌదరి, చాంద్ బాష కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభ




లింగసముద్రం, మండల రిపోర్టర్ - సురేష్ (శుభోదయం న్యూస్): ఉపాధ్యాయల హక్కులు సమస్యలు కొరకు పోరాటం చేస్తూ వాటిని సాధించే దిశగా పనిచేస్తూ ఉపాధ్యాయ ఉద్యమంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న చరిత్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కి ఉందని నెల్లూరు జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ అన్నారు. మండల కేంద్రమైన లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం యూటీఎఫ్ స్వర్ణోత్సవంలో భాగంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయురాలు సరోజిని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న చలపతి శర్మ మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన యూనియన్ గా పేరు తెచ్చుకొని ఎన్నో పోరాటాలు చేసి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారమయ్యేలా చేసిందన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూనియన్ సాధించిన ఎన్నో విజయాలను, పోరాటాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.పోరాటం ద్వారానే హక్కులను సాధించుకొని,సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ విధంగా ఉపాధ్యాయులందరూ వారికి వచ్చిన సమస్యలను గురించి కలిసికట్టుగా పోరాడితేనే పరిష్కారం అవుతాయని,ప్రభుత్వాలు దిగివస్తాయని చెప్పారు.ఈ సందర్భంగా పలువురు సీనియర్ యుటిఎఫ్ కార్యకర్తలను రిటైర్డ్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.అదేవిధంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన లింగసముద్రం పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు కల్లూరి ప్రభాకర్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. పెద్దపవని టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య ఆయన కుమారుడు సాయినాథ్ జ్ఞాపకార్థం ఉపాధ్యాయులకు బ్యాగులను అందజేశారు ఈ సందర్భంగా సాంబయ్యను ఘనంగా శాలువా కప్పి మెమొంటో అందజేసి సత్కరించారు.ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు,కే సూర్య ప్రకాష్ రావు శ్రీనివాసరావు,యుటిఎఫ్ నాయకులు మల్లెబోయిన సుధాకర్,కూరపాటి రమేష్, టి సుధాకర్ రావు,ఎం కొండయ్య,కే ప్రభాకర్,కే మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## లింగసముద్రం - యుటిఎఫ్ నూతన మండల కమిటీ






లింగసముద్రం, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): లింగసముద్రం మండలం యుటిఎఫ్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో మండల కమిటీని ఎన్నుకున్నారు గౌరవాధ్యక్షులు - వై రామచంద్రయ్య,అధ్యక్షులు -ఎస్ సూర్యనారాయణ,సహాధ్యక్షులు - ఆర్ వెంకటకృష్ణ,సహధ్యక్షులు - ఎస్ శాంత కుమారి,ప్రధాన కార్యదర్శి - టి సుధాకర్ రావు,కోశాధికారి - కే మహేంద్ర, కమిటీ సభ్యులుగా ఎం.లక్ష్మమ్మ,సిహెచ్.సతీష్, సిహెచ్.రాజేష్,ఏ.సాంబయ్య,ఎం.కొండయ్య,పి.భాస్కర్,ఎంఎల్ నరసింహారావు ఆడిటర్ గా కే.ప్రభాకర్ లను ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా ఎస్.సూర్యనారాయణ,టి.సుధాకర్,టి.సరోజినీ,ఎం.ఎం.సుధాకర్ రావు,డి.మాధవరావు లను ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీ చేత యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ.చలపతి శర్మ, యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు ప్రమాణం చేయించారు.

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు



కందుకూరు, అర్బీ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్): కందుకూరు మండలం పందలపాడు గ్రామంలో 20 కుటుంబాల వారు వైసీపీ పార్టీ వీడి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు



సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ తగిన గుర్తింపు ఉంటుందని, పాత, కొత్త నాయకులు అందరూ కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు కూనం సుబ్బారెడ్డి, గోచిపాతల మోషే, రామాల కృష్ణారెడ్డి కూనం రామకృష్ణారెడ్డి, కంజుల వెంకటరామిరెడ్డి, కంజుల రామచంద్రారెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

## మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



యర్రగొండపాలెం, (శుభోదయం న్యూస్ ) రిపోర్టర్ నారయణ): యర్రగొండపాలెం పట్టణంలోని మాచర్ల రోడ్ లో గల ముస్లిం షాధిఖాన లో కర్నూలు వారి శాంతిరాం ఐ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ముఖ్యఅతిదులుగా పాల్గొన్న, యర్రగొండపాలెం మండల విద్యాశాఖ అధికారి పి ఆంజనేయులు మరియు, ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ప్రారంభించారు విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ సర్వేంద్రియం నయనం ప్రధానం అన్న విధంగా ఇటువంటి కార్యక్రమాలు



ఏర్పాటు చేయడం డాక్టర్ షేక్ ఇస్మాయిల్ , సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజల చేత డాక్టరేట్ బిరుదు అందుకోవడం అంతేకాకుండా చిన్న వయసులోనే ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడము ఇటువంటి వారి పైన ఆ అల్లా ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని తెలియజేశాడు.అనంతరం డాక్టర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ వెనుకబడిన నియోజకవర్గం లో ఇటువంటి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోపరుచుకోవాలని, ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి కంటి ఆపరేషన్ చేయించుకోవాలంటే వేలకు వేలు ఖర్చు అవుతున్న అటువంటి సమయంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం, ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించడం అనేది, మంచి శుభ పరిణామం అని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ ఖాసిం వలి, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ కరీం భాష, కార్యదర్శి షేక్ ఖలీల్, సహాయ కార్యదర్శి షేక్ కాసిం సాహెబ్, కోశాధికారి షేక్ బాషా,జనసేన పార్టీ నాయకులు ఆకుల రమేష్, రియాజ్, సిపిఐ నాయకులు చెన్నయ, బీసీఏ నాయకులు వెంకటేశ్వర్లు,పి టి ఎల్ యు నాయకులు నాన్న నాగేశ్వరరావు, మురళి, మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 30 లక్షలతో మూడు పంచాయతీ సిసి రోడ్లు

### ఎర్రగొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన





పుల్లలచెరువు, (శుభోదయం న్యూస్) రిపోర్టర్ లక్ష్మణ్ : పుల్లలచెరువు మండలంలో పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా ముటుకుల గ్రామంలో 10 లక్షలు, మర్రివేముల గ్రామంలో 10 లక్షలు, సింగుపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్. కాకర్ల కోటయ్య. శనగ నారాయణరెడ్డి బి సుబ్బారెడ్డి. ఎంపీడీవో. వసంత రావు నాయక్ మండల ప్రభుత్వ అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారులకు పౌష్టికాహారం, పండ్లు పంపిణీ..



సింగరాయకొండ (శుభోదయం న్యూస్): శానంపూడి గ్రామానికి చెందిన పంతగాని వెంకట వరుణ్ తేజ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు సోమరాజు పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజన కాలనీ చిన్నారులకు,వారి తల్లులకు మరియు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పంతగాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల్యం నుండే పిల్లలకు సేవా భావం అలవాటు చేస్తూ,చదువుతో పాటుగా సామాజిక స్థితిగతులను పరిచయం చేయాలన్నారు.తద్వారా సామాజిక స్పృహ, దేశం పట్ల నిబద్ధత,తమది అనుకొనే వస్తువును అవసరం ఉన్నవారికి ఇద్దామనే మంచి వ్యక్తిత్వం అలవడుతుందన్నారు.అదేవిధంగా గత తొమ్మిది సంవత్సరాల నుండి తన కుమారుడు వరుణ్ తేజ పుట్టినరోజు వేడుకలు కుటుంబ సమేతంగా ఈ విధంగా చిన్నారుల మధ్య జరుపుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమానికి అంగన్వాడీ సిబ్బంది సహకారం అందించారు.

## కాంగ్రెస్ సర్కారుకు రైతుల ఉసురు తాకుతుంది..

### బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్



రేగొండ, మండల్ రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతులను ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు అన్నదాతల ఉసురు తప్పదన్నారు.వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్



ప్రభుత్వ చర్యకు నిరసనగా ఆదివారం ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలో భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు జ్యోతి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేంధర్ ఆధ్వర్యంలో పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారి పై రైతులతో కలిసి మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంకం రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాం రాం చెబుతుందని ఎన్నికలకు ముందే కేసీఆర్ చెప్పిన మాటలను రేవంత్‌రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని తెలిపారు. వానాకాలం రైతు భరోసాను ఎగ్గొట్టి రైతుల నోట్లో రేవంత్ రెడ్డి మట్టి కొట్టాడని మండిపడ్డారు.కాంగ్రెస్ సర్కార్ కు రైతుల ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు.కేసీఆర్ రూ.10వేల ముష్టి వేస్తున్నాడు.. మేము రూ.15 వేలు ఇస్తామన్న సిఫాయి ఇప్పు డు ఎక్కడ అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి రైతుల వద్దకు వెళ్తే వీపు చింతపండు అవటం ఖాయమని అన్నారు. వానాకాలం రైతు భరోసా ఎట్టిపరిస్థితుల్లోనూ ఇవ్వాల్సిందేనని.. లేదంటే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు రూపిరెడ్డి చంద్రారెడ్డి, ఎంపీటీసీ హమీద్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కానుగంటి శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ లు దగ్గ సంధ్య వెంకటేశ్వరరావు, గండ్ర యువసేన అధ్యక్షుడు సుదనబోయిన సుమన్, గండ్ర యువసేన మండల ప్రధాన కార్యదర్శి సాదు నగేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రఘుశాల తిరుపతి, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాట్ల రాజేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం





శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్): గ్రామాల అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రి ఎస్ సవిత అన్నారు.ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ మండల పరిధిలోని రాంపురం పంచాయతీ మరువపల్లి గ్రామం లో 86 లక్షల రూపాయల నిధులతో ,పలు అభివృద్ధి పనులకు మంత్రి సవిత భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలన లో అభివృద్ధి పరుగులు పెడుతోందని పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.రాష్ట్రంలోని



అన్ని గ్రామాలలోపల్లె పండుగ కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగిందన్నారు. మొదటి దఫా పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. త్వరలోనే రెండవ దఫా నిధులను కేటాయించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఎంతగానో కృషి చేస్తున్నరన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి భారతదేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు.సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగానే ఉచిత గ్యాస్ సిలిండర్లు, జనవరి నెలలో తల్లికి వందనం, మార్చి నెలలో అన్నదాత సుఖీభవ వంటి పథకాలను కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు.గత ప్రభుత్వ తప్పిదలవల్ల రాష్ట్రం పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేక అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామ పంచాయతీలలో సర్పంచులకు అధికారం లేకుండా చేయడమే కాకుండా కుంటుపడిన అభివృద్ధికి వారిని బాధ్యులను చేసింది, మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ సర్పంచులకు పూర్తిగా అధికారమిచ్చి సర్పంచుల కు గౌరవం ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నికి భారీగా నిధులు కేటాయించి జీవం పోషిందనారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మను గజమాలతో ఘనంగా ఈకార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు మంత్రి భర్త వెంకటేశ్వరరావు, రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు, నరసింహులు, పెనుగొండ పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీరాములు, పెనుగొండ పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, స్థానిక టిడిపి నాయకులు త్రివేంద్ర, నరసింహులు, రామకృష్ణారెడ్డి, మావటూరు గోపాల్,టిడిపి మహిళా నాయకురాలు చంద్రకాంతమ్మ, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డిప్యూటేషన్లలో సీనియర్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక



రామగుండం, మండలం రిపోర్టర్ – తిరుపతి, (శుభోదయం న్యూస్): గోదావరిఖనిలో ఆదివారం రోజున సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం గోదావరిఖని హెచ్ఎంఎస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సమావేశంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, ఏ ఐఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు జీ రాములు పాల్గొని మాట్లాడుతూ...సింగరేణిలో సంవత్సరాల తరబడి పని చేస్తున్నటువంటి సీనియర్ కార్మికులకు సర్వేసులలో డిప్యూటేషన్ పై అవకాశాలు ఇవ్వకుండా జూనియర్ కార్మికులకు ఇవ్వడం సరైనటువంటిది కాదనీ సీనియర్ కార్మికులను కంపెనీ అధికారులు గుర్తించి వారికి న్యాయంగా డిప్యూటేషన్ అవకాశాలు కల్పించాల్సిందిగా సింగరేణి యాజమాన్యానికి అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేశామనీ కొంతమంది దళారీలచే లక్షల రూపాయలు చేతులు మారి డిప్యూటేషన్ల దందాను కొనసాగిస్తున్నారనీ అన్నారు. సింగరేణి ఉన్నత అధికారులు దీనిపై దృష్టి సారించాలని పారదర్శకత పాటించి ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని కోరుతున్నామన్నారు, అలాగే సింగరేణిలో 30–40 సంవత్సరాల క్రితం పనిచేసిన కార్మికులు మారు పేర్లు కలిగి ఉన్నారని వారి వారసులకు ఉద్యోగాలు కల్పించడంలో సింగరేణి యజమాన్యం అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తుందనీ గతంలో గుర్తింపు సంఘం గా ఉన్న టీబీజీకేఎస్, టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా మారు పేర్లను సరి చేస్తామని సింగరేణి కార్మికులకు హామీ ఇచ్చి నిలబెట్టుకోలేదనీ రిటైర్డ్ అయిన కార్మికుల కుటుంబాలు తమ వారసుల ఉద్యోగాల విషయములో విజిలెన్స్ ఎంక్వయిరీ ల పేరిట అనేక కేసులు పెండింగ్లో ఉండడం వల్ల ఎదురు చూస్తున్నారనీ వీటి అన్నిటిపై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మారుపేళ్లను సరిచేసి వారి కుటుంబాలకు ఉద్యోగాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యల ను పరిష్కరించాలని లేని యెడల సింగరేణి వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ యొక్క సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు జక్కుల నారాయణ,ఈ నరేష్, ఎం కొమరయ్య,పి శేఖర్, జి మల్లేశం, ఈ రాజేందర్.పెగడపల్లి రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మారుపేరు విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుల ఆధ్వర్యంలో....

### విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుడు శ్రీధర్ కు కొవ్వొత్తులతో ఘన నివాళి



గోదావరిఖని, టౌన్ రిపోర్టర్ – సురేష్, (శుభోదయం న్యూస్): స్థానిక ప్రధాన చౌరస్తాలో సింగరేణి మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుడు శ్రీధర్ మానసికంగా చిందించి గుండెపోటుతో చనిపోవడం జరిగింది. సింగరేణి మారుపేరు విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుల ఆధ్వర్యంలో విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుడు శ్రీధర్ కు కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి హెచ్ ఎం ఎస్ రియాజ్ అహ్మద్,ఏఐటీయూసీ మడ్డి ఎల్లయ్య గౌడ్, సిఐటియు మిండే శ్రీనివాస్, బి ఎం ఎస్ యాదగిరి సత్తయ్య, టీబీజీకేస్ వడ్డేపల్లి శంకర్, హాజరై శ్రీధర్ చిత్రపటానికి కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సింగరేణి మారుపేరు విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు లక్క శ్రావణ్, తిరుమల, శ్రీనివాస్, సునీల్, నవీన్, సత్యం, వెంకటేష్, కార్తీక్, శ్రీకాంత్, అరుణ్, సుధాకర్, సతీష్, రవి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎలక్షన్ ఓటర్ నమోదు ప్రక్రియ గురించి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం



రామగుండం, మండలం రిపోర్టర్ – తిరుపతి, (శుభోదయం న్యూస్) : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 12 గంటలకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ గారు హాజరై మాట్లాడుతూ: రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్ కోసం గ్రాడ్యుయేట్స్ పూర్తి చేసిన వారి డాక్యుమెంట్స్ ( ఆధార్ కార్డు ,డిగ్రీ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఓటర్ ఐడి కార్డ్ )తీసుకొని వారి ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రతి ఒక్క డివిజన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరూ అన్ని డివిజన్లో తిరిగి తీసుకోవాలని. అలాగే రాబోయే కార్పొరేటర్ ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి డివిజన్లో తిరుగుతూ రామగుండం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న మన అన్నగారు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు చేస్తున్న అభివృద్ధిని ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేలా చెప్పాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.


## రైతుల కడుపు కొట్టిన రైతు వ్యతిరేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### దోమ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె. రాజిరెడ్డి



దోమ, (శుభోదయం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ రైతుబంధుకు 15,000–/ రూ, ఇస్తామని చెప్పి, వర్షకాల రైతు భరోసా ఎగ్గొట్టిన తీరును నిరసిస్తూ దోమ మండల కేంద్రం లో గ్రామాల బీ ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ ల అధ్యక్షులు కె. రాజిరెడ్డి, మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్, ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. రైతు వ్యతిరేక రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ మండల మాజీ ఎంపీటీసీ లు, సర్పంచ్ లు,బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం



ఖమ్మం, జిల్లా ప్రతినిధి – వేల్పుల మురళి (శుభోదయం న్యూస్): సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, మహాలక్ష్మిల కుమారుడు భార్గవ్ పెళ్లి చిద్విత సాయితో ఇటీవల జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సండ్ర ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ లోని బోనకల్ రోడ్ నందు ఉన్న శ్రీ లక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కు బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు హాజరై నూతన దంపతులకు పూల బోకే ఇచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరానికి చెందిన చీకటి వెంకట అప్పారావు గిరిజ దంపతుల కుమార్తె దీక్షిత చౌదరి, కాకర్ల సాయి యశ్వంత్ ల వివాహం ఇటీవల జరుగగా ఆదివారం నాడు ఖమ్మం లో వారి నివాసానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వర రావు, తాటి వెంకటేశ్వర్లు, బి.ఆర్.ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, దిశ కమిటీ మాజీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ, వైరా బి.ఆర్.ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, తన్నీరు రవి, జవ్వాజి రవి, తాళ్లూరి శ్రీనివాస్ చౌదరి, కొడగంటి ఆంజనేయులు, ఎదునూరి శ్రీను, గొల్లమందల విజయ్, షేక సైదా, నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి, రేగళ్ల కృష్ణప్రసాద్, సింగవరపు నరేష్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే నట్టేటా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



రామగుండం, మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) : కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే రైతుబంధు పథకం అమలు చేయకుండా రైతులను రెవంత్ రెడ్డి సర్కార్ నట్టేటా ముంచిందని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు విమర్శించారు. రైతు




భరోసాపై సబ్ కమిటీ వేశాం. ఆ కమిటీ రిపోర్ట్ వచ్చాక వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా వేస్తామన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యాఖ్యలు నిరసనగా బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ గారి పిలుపు మేరకు అదివారం అంతర్గాం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో సిఎం రెవంత్ రెడ్డి దిష్టి బోమ్మ ను బి.ఆర్.ఎస్ శ్రేణులు దహనం చేశారు. రైతు భరోసా అమలు చేయాలని రోడ్డుపై బైఠాయించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తోపాటు బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ఆరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ గారు మాట్లాడుతూ. తొలి సిఎం కేసీఆర్ పాలన యావత్తు తెలంగాణ రాష్ట్ర రైతులు రారాజులుగా బతికరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరి పాలనలో రైతులకు కష్టాలు కన్నీళ్లు మిగిలాయాన్నారు రైతు భరోసాపై సబ్ కమిటీ వేశాం. ఆ కమిటీ రిపోర్ట్ వచ్చాక వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా వేస్తామన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యాఖ్యలు విడ్డురంగా ఉన్నయాన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో రైతులకు సకాలంలో రైతుబంధు డబ్బులు ఖాతాల్లో జమా చేశారని గుర్తు చేశారు. అబద్దపు హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రజలను, అన్ని వర్గాల వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీరు ఇచ్చిన హామీలపై నేరవెర్చదాకా పోరాడుతని రైతులకు, ప్రజలకు అండదండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో అంతర్గాం మండల మాజీ జడ్పీటీసీ ఆములనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు బండారి ప్రవీణ్, మేరుగు పోచం, దర్ని రాజేష్, అర్షనపెల్లి శ్రీనివాస్, గంగాధరి రామన్న,సందేళ్ల మల్లయ్య, మాజీ ఎంపీటీసీ కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి,కార్పొరేటర్ కలవచర్ల కృష్ణవేణి,నారాయణదాస్ మారుతీ నాయకులు రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్,,తోకల రమేష్,అర్షనపేల్లి రాజు, కొరండ్ల రాజి రెడ్డి,సట్టు శ్రీనివాస్, ముద్దసాని సంధ్యారెడ్డి,కొల్లూరి సమరం, ఎండీ అత్తారుద్దీన్, కాంపెల్లి సంతోష్, అవునూరి రాజేష్,కొంకటి సారయ్య,సారయ్య నాయక్, అర్షనపెల్లి శ్రీకాంత్,అవునూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మరియు డ్రగ్స్ పై పోలీసుల ఉక్కుపాదం




రామగుండం, మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్ ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డ్రగ్ నిర్మూలన కార్యక్రమాన్ని చేపడుతున్నది చేపట్టి నిర్మూలన కార్యక్రమానికి అనుగుణంగా పోలీసు వ్యవస్థను సన్నద్ధం చేస్తున్న క్రమంలో మన గోదావరిఖని పట్టణం యందు గంజాయి మరియు డ్రగ్స్ అనేవి లేకుండా చేయాలని కృత నిశ్చయంతో మన గోదావరిఖని పోలీస్ పనిచేస్తున్నారు. దానిలో భాగంగానే ఇప్పటివరకు (3) గంజాయి కేసులు పెట్టి 24 మంది గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగింది. వారి దగ్గర నుండి 16 కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగింది. అదేవిధంగా గంజాయి తాగుతున్న 43 మంది యువకులను గుర్తించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఇలా చేస్తున్న క్రమంలో నిన్న తేదీ 19.10.2024 రోజున పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో ఇద్దరు యువకులు బైక్ పైన వచ్చి మిలీనియం కోటర్స్ ఏరియాలో చెట్ల మధ్యలో రాత్రి 9 గంటల సమయంలో సిగరెట్ తాగుతూ అందులో గంజాయి పెట్టి త్రాగుతున్నారాగుతున్నారని గమనించి వారిని పట్టుకోవడం జరిగింది. వారి దగ్గర నుండి 80 గ్రాముల గంజాయిని, బైక్,రెండు సెల్ ఫోన్లను సీజ్ చేయడం జరిగింది. వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా అందులో ఒక వ్యక్తి హైదరాబాద్ బాలానగర్ లోని ఒక వ్యక్తి దగ్గర 250 గ్రాములు గంజాయిని తీసుకొచ్చినాడని దానిలో నుండి ఇద్దరు వ్యక్తులు కలిసి ఒకరోజు తర్వాత మరొక రోజు తాగుతున్నారని ఒప్పుకున్నారు. వీరి పైన కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది. వీరు ఎవరికి అమ్మినారు ఎక్కడి నుంచి తీసుకొచ్చినారు అనే దాని పైన విచారణ కొనసాగుతున్నది వీరికి తప్పనిసరిగా శిక్షపడే విధంగా చర్యలు తీసుకుంటాము. అందరికీ పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి..... ఎవరైనా గంజాయి తీసుకొచ్చునా, అమ్మినా, కొని త్రాగినా.. వారి పైన చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాము. గతంలో మాదిరిగా కౌన్సిలింగ్ లాంటి ఇవ్వడం ఉండదు, నేరుగా కేసులు నమోదు చేసి వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తల్లిదండ్రులు, పెద్దలు మీ పిల్లల యొక్క ప్రవర్తన పైన, వారి నడవడిక పైన శ్రద్ధ వహించాలని వారు చేస్తున్న కార్యక్రమాలు అనుమానంగా ఉంటే తప్పనిసరిగా మందలించాలని అవసరమైతే పోలీసు కు సమాచారం ఇవ్వాలని తెలియజేస్తున్నాము పోలీస్ పోలీసులకు అందరు సహకరించి మన ప్రాంతంలో డ్రగ్స్ రహిత, గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# దోషులను..అరెస్ట్ చేయాలి





పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : హిందూ దేవాలయాలపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయకుండా శాంతియుతంగా నిరసన చేస్తున్న హిందువులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం విడ్డూరంగా ఉందని బజరంగ్దళ్ మండల అధ్యక్షుడు బోల కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం పాపన్నపేటలో విశ్వహిందూ పరిషత్,బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ టెంపుల్ వద్ద శాంతియుతంగా నిరసన చేస్తున్న హిందువులపై రాష్ట్ర ప్రభుత్వం లాఠీ చార్ట్ చేయించడం హేయమైన చర్య అన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చేష్టలను మానుకోవాలన్నారు. ఇప్పటికైన వెంటనే ఆలయాలపై దాడి చేసిన అరెస్ట్ చేయాలని,బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కార్యకర్తలు వెంకటేశం,గోపాల్,ఉదయ్,ప్రేమ్ సాగర్,శివ కార్తీక్,శ్రావణ్,మాధవ్, వెంకట్,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత వ్యాఖ్యలు.. నమ్మించి మోసం మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా




పాపన్నపేట, (శుభోదయం న్యూస్ ): పాపన్నపేట సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలోస్థానిక నాయకులతో కలిసి ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ



దగ్ధం చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఎన్నికల సమయంలో రైతులకు రుణమాఫీ,రైతు భరోసా కల్పిస్తామని మోసపూరిత వ్యాఖ్యలు చేసి రేవంత్ సీఎం అయ్యాడని పద్మదేవేందర్ రెడ్డి అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ,రైతుబీమా,కళ్యాణ లక్ష్మి,ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వం దేనని ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ,రైతు భరోసా,ఇందిరమ్మ ఇల్లు,తులం బంగారం కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు చేతకాని ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా నాయకులు కుమ్మరి జగన్నాథం,తాడేపుసోములు,బాలాగౌడ్,శ్రీనాథ్,అనిల్ రెడ్డి,బాబా గౌడ్,అంటోని తదితరులు పాల్గొన్నారు.

# ప్యూరిఫై వాటర్ సేల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తోడేటి శంకర్ గౌడ్




గోదావరిఖని టౌన్, రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్) : ప్యూరిఫైడ్ వాటర్ సేల్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా సీనియర్ బిఆర్ఎస్ నాయకులు తోడేటి శంకర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా ప్యూరిఫైడ్ వాటర్ సేల్స్ అసోసియేషన్ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షులుగా తోడేటి శంకర్ గౌడ్,ఉపాధ్యక్షులుగా తొవిటి శ్రీధర్,మంతెన శేఖర్ బాబు, ప్రధాన కార్యదర్శిగా పేరాల రవి,సంయుక్త కార్యదర్శి సోమారపు రాజశేఖర్, కోశాధికారిగా ఆరెపల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా దాడి శ్యామ్ కుమార్,రాతి సురేందర్, బిటుకూరి కుమార్,రాయి శెట్టి శివకుమార్,మామిడి కిరణ్ కుమార్,సుంకరి రమేష్,డాకూరి సందీప్ రెడ్డి లు ఎన్నికయ్యారు. నూతన కమిటీకి జిల్లావ్యాప్తంగా ఉన్న ప్యూరిఫైడ్ వాటర్ సప్లై సరఫరాదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట ,పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్ ):రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన గడిచిన నాలుగు నెలలుగా ఆపదలో, అవసరంలో ఉన్న వారు అడిగి వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆపన్నహస్తం లభిస్తోందన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. ఎమ్మెల్యేను కలవాలి అంటేనే నెలలు తరబడి తిరగాల్సిన పని లేదని, అయినా సాయం అందుతుందో లేదో అన్న ఆందోళనతో నిరీక్షించాల్సిన పరిస్థితులు మారాయన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అడిగి వారికి లేదనకుండా సాయం చేస్తున్న సీఎం చంద్రబాబుకు ఎంతో మంది చిన్నారులు, విధివంచితులకు ప్రాణదాతగా నిలుస్తున్నారన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన 8మంది లబ్ధిదారులకు రూ.6.91 లక్షల విలువైన ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు. చిలకలూరి పేటలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారందరికి చెక్కులు పంపిణీ చేశారు. చిలకలూరిపేటకు చెందిన గ్రంధి లక్ష్మీపార్వతికి రూ.51,310, బొందిలి నాగప్రసన్నబాయికి రూ.40,600, గణపవరానికి చెందిన కోమటినేని పావనికి రూ.1.50 లక్షలు, లింగంగుంట్లకు చెందిన మద్దుకూరి రమాదేవికి రూ.95,601, గజ్జల శివకుమార్‌కు రూ.25 వేలు, కావూరుకు చెందిన నాయుడు శ్రీనివాసరావుకు రూ.75 వేలు, అప్పాపురానికి చెందిన ఆరేటినాగేశ్వరరావుకు రూ.1,51,333, దింతెనపాడుకు చెందిన అత్తోట రామారావుకు రూ.1,02,619 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని, ఆపరేషన్ చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులను అందించామన్నారు. గత వైసీపీ పాలనలో సీఎం సహాయ నిధి కింద ఎవరికి సాయం అందేది కాదన్నారు. కొన్ని సందర్భంగాల్లో వైకాపా ప్రభుత్వం ఇచ్చిన చెక్కులు చెల్లవని ఆస్పత్రులు తిప్పి పంపిన విషాదాలు కూడా చూశామన్నారు. కానీ ఆ పరిస్థితి పూర్తిగా మార్చుతు సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతీ పేదవాడికి సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందుతుందన్నారు. ఆపదకాలంలో ఆదుకునే సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఉత్తరాఖండ్ చార్‌ధామ్ యాత్ర ముగింపు తేదీలివే



ఏపీ స్టేట్ బ్యూరో - కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): ఉత్తరాఖండ్ చార్‌ధామ్ యాత్ర ముగింపు తేదీలివే దేవభూమి ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్ర కొనసాగుతోంది. తాజాగా ఉత్తరాఖండ్ ప్రభుత్వం 4 ధామ్‌ల మూసివేత తేదీలను ప్రకటించింది. ఉత్తరాఖండ్ టూరిజం మంత్రి సత్పాల్ మహరాజ్ ఆ వివరాలు వెల్లడించారు. నవంబర్ ఒకటిన గంగోత్రి ధామ్ తలుపులు మూసేస్తామని, యమునోత్రి ధామ్, కేదార్‌నాథ్ ధామ్ తలుపులు నవంబర్ 3న మూసివేయబడతాయన్నారు. అలాగే నవంబర్ 4న తుంగనాథ్ ధామ్ తలుపులు, నవంబర్ 17న బద్రీనాథ్ ధామ్ తలుపులు మూసివేయనున్నామని అన్నారు.

# నందిగామ మండలం ఆశా వర్కర్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం




ఏపీ స్టేట్ బ్యూరో - కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): నందిగామ మండలం ఆశా వర్కర్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం సీఐటీయు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆశ వర్కర్ సీనియర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కమల మాట్లాడుతూ. ఆశా కార్యకర్తలకు నిలిపివేసిన వితంతు ఒంటరి మహిళా పెన్షన్లు పునరుద్ధరించాలి సిఐటియు డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరుతో ఆశా కార్యకర్తలకు నిలిపివేసిన ఒంటరి మహిళ వితంతు పెన్షన్లు తిరిగి పునరుద్ధరించాలని ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఏ కమల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం నందిగామ సిఐటియు కార్యాలయంలో ఆశా వర్కర్ల నందిగామ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆశా వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కమలా మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజలకు గర్భిణీలు బాలింతలు పసిపిల్లలకు నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లు పాత్ర ఎనలేనిది అని అన్నారు కరోనా సమయంలో సైతం తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ఆశా వర్కర్ల చేసిన కృషి ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ప్రశంసించింది అని చెప్పారు. ఆశా వర్కర్లు అందరూ దళిత బహుజన వర్గాలకు చెందిన పేద మహిళలు ఎక్కువగా ఉన్నారని చెప్పారు ప్రభుత్వం వీరికి కనీస వేతనం చెల్లించడం కాదని 10,000 మాత్రమే గౌరవ వేతనం ఇస్తుందని ఆశా వర్కర్స్ కు కనీసం పీఎఫ్ ఈఎస్ఐ క్లారిటీ పెన్షన్ ఇవ్వండి సౌకర్యాలు కూడా వర్తించడం లేదన్నారు పెరుగుతున్న తర్వాత వచ్చే గౌరవ వేతనం కూడా చాలటం లేదని అనే కార్తిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె. గోపాల్, ఆశ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి తిరుమల దేవి ,వనజ, కవిత రేణుక తదితరులు పాల్గొన్నారు.

# గొట్లూరు గ్రామంలో పల్లె పండుగ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన రెడ్డి (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రూరల్ గొట్లూరు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, మరియు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ,పల్లె పండుగ వాతావరణంలో, మన గొట్లూరు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టడం ఎంతో ముఖ్యమైనది. కులం, మతం, వర్గం సంబంధం లేకుండా, మా గ్రామానికి దాదాపు 98 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామని తెలియజేస్తున్నాను. మన గ్రామాన్ని మళ్లీ అభివృద్ధి చెందిన గ్రామంగా మార్చడం, అలాగే ఆంధ్రప్రదేశ్‌ను 'స్వర్ణాంధ్రప్రదేశ్'గా నిర్మించుకోవడం కోసం ఈ కార్యక్రమాలు చేపడుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం తోనే సాధ్యం అవుతాయని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో అందరు ప్రజలను సంఘటితంగా పనిచేయమని, అందరి కలిసి ముందుకు సాగాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా, గ్రామస్థులు, పౌరులందరూ కూడి, అభివృద్ధి ప్రణాళికలపై చర్చించడానికి, గ్రామాభివృద్ధికి కృషి చేయడానికి సన్నద్ధమయ్యారు.

# వైన్ షాపులు తెరవడం వారి ఇష్టమేనా..?




పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి - మహంకాళి, అక్టోబర్ 20: (శుభోదయం న్యూస్): గోదావరిఖని లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న మద్యం షాపు నిర్వాహకులు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఉదయం 10 గంటలకు తెరవాల్సిన వైన్ షాపులను 9- 9:30 నిమిషాలకే తెరిచి మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. గోదావరిఖని ఎక్సైజ్ శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. గోదావరిఖని లో ఈ రోజుఉదయం 9గంటలకు షాప్ తెరుస్తున్నారునే కచ్చితమైన సమాచారంతో అక్కడికి వెళ్లినమా ప్రతినిధికి కళ్ళకు కట్టినట్టు కనిపించింది. ఆదివారం మరింత తొందరగా లాభాపెక్షతో ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఉదయాన్నే అమ్మకాలు ప్రారంభిస్తే మరింత ఆదాయం పెరుగుతూనే ఉదేశంతో మద్యం వ్యాపారులు ఉదయాన్నే షాపులు తెరిచి అమ్మకాలు చేపట్టారు. ఇదేంటని అడిగితే మీరేంటి మమ్మల్ని అడిగేది అన్నట్లుగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఖని తిలక్ నగర్ ప్రాంతంలో ఇటీవలే మద్యం తాగి కుక్క.సంతోష్ పర్శురాంనగర్ నివాసి ఉదయం 7గంటలకు మద్యం సేవించి మరణించినాడు. ఎక్కడ పడితే అక్కడ బెల్ట్ షాపులు పుట్టుకొస్తున్నాయి. ఎక్సైజ్ అధికారులను సంప్రదించే ప్రయత్నం చేసిన అందుబాటులోఉండరు. ఎలాగైతే నేమి ప్రభుత్వానికి అధిక ఆదాయం సమకూర్తే చాలు అన్నట్లు వ్యాపారులు, అధికారులు, ప్రభుత్వం ఉన్నట్లుందని ప్రజలు వాపోతున్నారు.

# జిన్నారం మండల కేంద్రంలోని రైతు భరోసా ఎగవేతపై బీ ఆర్ ఎస్ పార్టీ భారీ నిరసన





జిన్నారం, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలో రైతు భరోసా ఎగవేతపై నిరసన కార్యక్రమం భారీ ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేదాకా ఈ ప్రభుత్వని వదలమణి తెలిపారు రైతు భరోసా ఇవ్వని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పైన రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా నిరసన్లు చేస్తామని భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమలతో ఉద్యమం ఉదృతం చేస్తు ముందుకు వెళ్తామణి తెలిపారు కార్యక్రమం అనంతరం అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆదర్శ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు వెంకటేష్ గౌడ్, మెట్టు కుమార్ యాదవ్, సోమిరెడ్డి, గడీల శ్రీకాంత్ గౌడ్, అంజయ్య యాదవ్, జిన్నారం మండల పార్టీ అధ్యక్షుడు నాయి కోటి రాజేష్,వివిధ గ్రామాల నుండి వచ్చిన, ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామకమిటి అధ్యక్షులు,అను బంధ సంఘాల అధ్యక్షులు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో మహిళ మృతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ): లింగంపేట మండలం ఐలాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు గృహంలో పాము కాటుకు గురై వృద్ధురాలు మరణించిన సంఘటన లింగంపేట మండలంలోని ఐలపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు మల్లయ్యల గంగవ్వ(64) గత పది రోజుల క్రితం తన తల్లి గారి గ్రామమైన ఎంగ్రియల్ గ్రామానికి వెళ్లి శనివారం తిరిగి ఐలాపూర్ గ్రామానికి వచ్చి తన ఇంటి యొక్క తాళం తీసి లోపలికి వెళ్తుండగానే గుర్తుతెలియని పాము కుడిచేతుకు కాటు వేసిందన్నారు. పాము కాటు వేసిన వెంటనే మృతురాలు గట్టిగా అరవడంతో గమనించిన చుట్టుపక్కల వారు వచ్చి కుమారుడు రఘుపతి కి సమాచారం ఇచ్చి హుటాహుటీగా కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో పరిశీలించిన డాక్టర్ అప్పటికే మరణించారని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అరుణ్ తెలిపారు.

## గుమ్మడిదల మండల బీఆర్ఎస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి







గుమ్మడిదల: (శుభోదయం న్యూస్): బీఆర్ఎస్ పార్టీ గుమ్మడిదల మండలం నూతన అధ్యక్షుడిగా కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డిని ముఖ్య నాయకుల సమక్షంలో ఎన్నుకున్నారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని సిజీఆర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ నూతన అధ్యక్షుడిగా కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతోపాటు ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా అన్నారం నరహరిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా స్థాపించబడిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నో కష్టాలు చూసిందని అన్నారు. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రత్యేక రాష్ట్రం సాధించి రెండుసార్లు అధికారంలోకి వచ్చిందని అన్నారు. గత హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లా మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఎన్నో పదవులు అనుభవించిన నాయకులు నేడు అధికారం మారగానే పార్టీ మారడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. నూతన మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో పార్టీని బలోపేతం చేయడమే కాక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసేంతవరకు ప్రజా గొంతుకై ప్రశ్నిస్తూ వస్తుందని అన్నారు. నూతనంగా ఏనుకోబడ్డ మండల నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరింత బలోపేతంగా పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,తాజా సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ను కలిసిన టీఎన్జీవోస్ ఉద్యోగులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ): యెల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావ్ ను కలిసి టీఎన్జీవోస్ కార్యాలయ నిర్మాణా భూమి పూజ కీ ఆహ్వానిచ్చిన యెల్లారెడ్డి యూనిట్ బృందం సభ్యులు.ఆదివారం యెల్లారెడ్డి టీఎన్జీవోస్ యూనిట్ అధ్యక్షుడు లచ్చిగారి మహిపాల్ అధ్యక్షతన వారి యొక్క బృందం యెల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ గారిని మార్యదపూర్వకంగ కలిసి టీఎన్జీవోస్ ఉద్యోగులు. కార్యాలయ నిర్మాణానికి నిధుల కోసం కలవటం జరిగింది. దానికి గౌరవ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం శాలువాతో సత్కరించి మొక్క ను అందజేసిన ఉద్యోగులు. ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శి వరాల శరన్ కుమార్, రవీందర్, కోశాధికారి, జాయింట్ సెక్రటరీ రాజగౌడ్, శ్రీకాంత్, అరుణ్, ముకీదు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు పృథ్వీ రాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పై భగ్గుమన్న బారాసా శ్రేణులు సింఎం దిష్టిబొమ్మ దహనం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతు భరోసా పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన ప్రకటనపై భారాసా శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక ధర్నా చౌక్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా భారాసా పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు రైతు భరోసా కింద ప్రతి రైతుకు ఎకరాకు 15000 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఏ రైతుకు కూడా ఎకరాకు పదిహేను వేలు ఇవ్వలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా శనివారం నాడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పై త్వరలోనే సబ్ కమిటీ ని ఏర్పాటు చేసిన తర్వాతనే రైతు భరోసా క్రింద రైతులకు నిధులు మంజూరు చేస్తామని అప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల చేసేది లేదని ఆయన స్పష్టం చేయడంతో ఒక్కసారిగా భారాసా శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆరోపించారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బే శారతుగా రైతులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం రహదారిపై సిఎం దిష్టిబొమ్మను దహనం చేశారు.రాస్తారోకో సందర్భంగా ప్రధాన రహదారిపై ఇరుపక్కల భారీగా వాహనాలు నిలిచిపోయాయి.స్థానిక పోలీసులు ఆందోళన కారులను శాంతి పజేయడంతో భారాసా నాయకులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల భారస అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షుడు ఎగుల నర్సింలు, మునిసిపల్ సభ్యులు ఎరుకల సాయిలు, భారాసా నాయకులు శ్రవణ్, నాగం సురేందర్, రాజయ్య, మల్లారెడ్డి, రాము, ఇమ్రాన్, భర్కత్, బబ్లూ, దయాకర్, గంగారెడ్డి, వసంతం, అలీల్ పాషా, గుండ అరవింద్, విఠల్, నారాయణ, దేవదాస్, రాజుతో పాటు రైతులు భారాసా కార్యకర్తలు నాయకులు పాల్గన్నారు.




## లింగంపేట్ మెట్ల బావిని సందర్శించిన రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఎండి రియాజ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ): కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలోని చారిత్రక కట్టడమైనటువంటి జక్సాని నాగన్న మెట్ల బావిని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఎండి రియాజ్ ఆదివారం సందర్శించడం జరిగింది. ఆయన వెంట మిత్ర బృందం, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాముని సుదర్శన్ నేత, కామారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ చింతల శంకర్, బిట్ల సురేందర్, ఎల్ బాబు, నర్సింగరావు, కమురుద్దీన్, అమృత్ ,సాయిలు, నాగరాజు ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ని కలసిన ఇబ్రహీంపట్నం ఎస్సై జి.విజయలక్ష్మి



ఏపీ స్టేట్ బ్యూరో -కోటేశ్వరావు (శుభోదయం న్యూస్): ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్, 20.10.2024.ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి.విజయలక్ష్మి మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు ని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెను కృష్ణప్రసాదు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఎస్సై కి సూచించారు.

## పున్నమిఘాట్ను మరింత అందంగా పరిశుభ్రంగా ఉంచండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



కృష్ణ, ఎన్టీఆర్ ఉమ్మడి జిల్లా బ్యూరో- మోహన్ రావు (శుభోదయం న్యూస్) : పున్నమి ఘాట్ ను మరింత అందంగా పరిశుభ్రంగా ఉంచాలని అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అక్టోబర్ 22, 2024 సాయంత్రం 6:30 గంటల నుండి పున్నమి ఘాట్ బబ్బురి గ్రౌండ్స్ లో జరగబోవు డ్రోన్ సమ్మిట్లో భాగంగా డ్రోన్ షో నిర్వహణ ఏర్పాట్లను అధికారులతో ఆదివారం ఉదయం పరిశీలించారు.కృష్ణానది తీరంలో పున్నమి ఘాట్ వద్ద రైలింగ్ దగ్గర పేరుకుపోయిన వ్యర్థాలను చూసి త్వరతిగతిన పరిశుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా గ్రౌండ్ ఉంచేటట్టు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్ణీత ప్రాంతాలలో త్రాగునీటి పాయింట్లను మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేసేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు, సూపర్ అంటే ఏంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ యస్ ఎన్ ప్రసాద్ జాయింట్ డైరెక్టర్ అమృత్ మరియు పిఓయూసీడీ ఇంచార్జ్ డాక్టర్ లత, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ రజియా షబీనా తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ఐఏఎస్ ఫ్రీ కోచింగ్ పరీక్ష నిర్వహణ



ధర్మవరం, నియోజకవర్గం - ఇంచార్జ్ గోవర్ధన రెడ్డి (శుభోదయం న్యూస్):శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ వారి సహకారంతో ధర్మవరం గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఐఏఎస్ ఫ్రీ కోచింగ్ పరీక్షకు 90 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అందులో 28 మంది అభ్యర్థులు ఢిల్లీలో కోచింగ్ తీసుకోవడానికి అర్హత సాధించారు.ఈ సందర్భంగా, కోచింగ్ మరియు వసతి సౌకర్యాలకు మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకరిస్తామని తెలిపారు. ఆయన 28 మంది అర్హులందరినీ అభినందించారు మరియు వారి విజయానికి మద్దతు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ లక్ష్మయ్య, ఐఏఎస్ అకాడమీ ఫౌండర్బీ సబ్ కలెక్టర్ వినూత్నబీ మరియు అభిషేక్ ఐఏఎస్ వొంటేరు శ్రీనివాస్ పాల్గొన్నారు. వారు అర్హులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు మరియు విద్యా సాధనలో సమర్థతను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం ద్వారా యువతలో సివిల్ సేవలపట్ల ప్రేరణను పెంపొందించడానికి సంస్కృతి సేవా సమితి కృషి చేస్తోంది. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని తెలిపారు.

## జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన టంగుటూరు జూనియర్ కాలేజీ విద్యార్థి ఎస్.కెమహమ్మద్ రఫీ



టంగుటూరు, మండలం రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) : స్థానిక పోతుల చెంచయ్య మెమోరియల్ జూనియర్ కాలేజీ విద్యార్థి షేక్ మహమ్మద్ రఫీ అండర్ 17 విభాగంలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు టంగుటూరు జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ తొట్టెంపూడి చక్రపాణి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి (సోమవారం) నుండి అనంతపురంలో జరిగే జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో రఫీ పాల్గొనున్నట్లు చక్రపాణి తెలిపారు. ఇందుకుగాను ఎన్నారై బెజవాడ శ్రీనివాసరావు విద్యార్థికి ప్రోత్సాహ బహుమతిగా 5000 రూపాయల నగదును అందించినట్లు ప్రిన్సిపల్ చక్రపాణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి రఫీ ప్రతిభకు కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న...

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి




ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన రెడ్డి (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలంలోని టీచర్స్ కాలనీ నందు మరియు తాడిమర్రి మండలం ఏకపాదం పల్లి గ్రామం రచ్చకట్ట దగ్గర అదేవిధంగా గొట్లురు గ్రామంలో జరిపిన పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమాలలో పాల్గొన్న ఆరోగ్య,కుటుంబ సంక్షేమ,వైద్య విద్య శాఖల మంత్రి సత్య కుమార్ యాదవ్ మరియు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి,ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్. అదేవిధంగా ముదిగుబ్బ పట్టణంలోని టీచర్స్ కాలనీ నందు మరియు తాడిమర్రి మండలం ఏకపాదం పల్లి గ్రామంలో అదేవిధంగా గొట్లురు గ్రామంలో కొత్తగా వేయు సి.సి రోడ్లకు శంకుస్థాపన చేశారు.అనంతరం తాడిమర్రి మండలం ఏకపాదం పల్లిలో మామిడి మొక్కల పెంపకం కార్యక్రమంలో పాల్గొని ఏకపాదం పల్లి గ్రామంలో ఉన్నటువంటి నరసింహ స్వామి ఆలయానికి విచ్చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అదేవిధంగా ముదిగుబ్బ పట్టణంలోని కాకతీయ రెస్టారెంట్ ఎదురుగా నూతన బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్




ధర్మవరం, నియోజకవర్గం - ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి(శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమంలో కక్షలతో పచ్చని చెట్లను నరికిన గ్రామాల్లో రోడ్లు వేయిస్తున్నామని.. నాలుగు నెలల్లో మా ప్రభుత్వం సాధించిన ప్రగతి ఇదేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ముదిగుబ్బ మండల కేంద్రం, తాడిమర్రి మండలం ఏకపాదంపల్లి, అలాగే ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్, హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి, జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మూడు ప్రాంతాల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ అరాచక పాలన చూసిన ధర్మవరం ప్రజలు.. ఇప్పుడు అభివృద్ధి పాలన అంటే ఏంటో చూస్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల చేదు జ్ఞాపకాలను చెరిపివేసి.. గ్రామాల్లో పండుగ వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో తాగునీటి సమస్య తీర్చేందుకు ఇప్పటికే అన్ని ప్రణాళికలు చేస్తున్నట్లు వివరించారు. మంత్రి సత్య కుమార్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లామని.. ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. జిల్లేడు బండ ప్రాజెక్టు విషయంలో బాధితులు అందరికీ న్యాయం చేస్తామని శ్రీరామ్ భరోసా ఇచ్చారు. తాడిమర్రి మండలంలో చెట్లు నరికే విష సంస్కృతి మనం చూసామని... దీనిని రూపుమాపేందుకు ప్రతి గ్రామంలోనూ మొక్కల పంపిణీ చేపట్టినట్లు గుర్తు చేశారు. పార్టీ అధికారంలోకి రాగానే.. మళ్లీ ఇదే గ్రామాల్లో రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టినట్లు వివరించారు. మంత్రి సత్య కుమార్ ధర్మవరం అభివృద్ధి విషయంలో ఒక ఖచ్చితమైన ప్రణాళికతో ఉన్నారని.. మనం ఇప్పటికే ఆయన దృష్టికి అనేక సమస్యలు తీసుకెళ్లామని.. వాటన్నింటిని పరిష్కరిస్తారన్నారు. మరోవైపు జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా చొరవ చూపుతున్నారన్నారు. ఆయన వలనే ఈరోజు రాష్ట్రంలో గ్రామాలకు పండుగ వచ్చిందని అన్నారు. మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఇక్కడి ప్రజలు గెలిపించాలని.. వారికి ఏ సమస్య వచ్చినా అది నా సమస్యగా భావిస్తానని అన్నారు. ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత అని సత్యకుమార్ వ్యాఖ్యానించారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి ఎంపీ నిధులు మంజూరు చేస్తానని ప్రకటించడం జరిగింది.

## వీర మరణం పొందిన జవాన్ రాజేష్ కు నివాళులు అర్పించిన ఆదర్శ సేవా సంఘం సభ్యులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): బ్రహ్మంగారి మఠం మండలంలోని పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కొడవటి కంటి రాజేష్ చతిస్గడ్ లోని మిజాపూర్ లో ఇండో టిబిటన్ బోర్డర్ పోలీస్ లో జవాన్గా పనిచేస్తున్నారు. ఈ నెల 19 వ తేదీన నక్సల్స్ అమర్చిన మైనింగ్ బాంబ్ పేలి వారు మరణించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాండురంగ వీధిలో గల ఆదర్శ గ్రీన్ పార్క్ సైనిక స్థూపం దగ్గర మాజీ సైనికులు తోపాటు ఆదర్శ సేవా సంఘం తరపున అధ్యక్షులు భీమిశెట్టి కృష్ణమూర్తి, గౌరవాధ్యక్షులు చెన్నా ప్రకాష్, కార్యదర్శి గుద్దిటి నాగార్జున, మారుతి, నాగభూషణ, తదితరులు రాజేష్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీర జవాన్ రాజేష్ మృతి బాధాకరమని, అయినా దేశం కోసం తన ప్రాణాలు వడ్డీన మహనీయుడని వారు తెలిపారు. వారి కుటుంబానికి సంతాపం తెలియజేశారు. ఈ కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలిపారు.

## కూటమి ప్రభుత్వాన్ని పట్టభద్రులు ఆశీర్వదించాలి



కృష్ణ ఎన్టీఆర్ బ్యూరో- మోహనరావు (శుభోదయం న్యూస్): కూటమి పాలనతో ఆంధ్ర ప్రదేశ్ కు శుభ ఘడియలు ప్రారంభమయ్యాయి అని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. ఆదివారం నాడు చందర్లపాడు మండలం, నందిగామ రూరల్ టౌన్ క్లస్టర్ యూనిట్ పోలింగ్ బూత్ ఇన్చార్జిలతో విడివిడిగా సమావేశమయ్యారు. నాయకులు అందరూ బాధ్యత వహించి పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. ఈ బాధ్యతను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పట్టభద్రుల ఓటర్ల జాబితా రూపొందించాలని సూచించారు. నమోదు సమయం తక్కువ ఉన్నందున పట్టభద్రుల ఓట్ల నమోదు వేగవంతం చేయాలని కోరారు. గతంలో ఓటువేసుకున్నా మరలా కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటిని, ప్రతి బూత్ లు వారీగా తిరిగి పట్టభద్రులను గుర్తించి ఆఫ్ లైన్లో గాని ఆన్లైన్లో గాని ఓటు నమోదు చేయించాలన్నారు. ఓటు నమోదు ప్రక్రియ విజయ వంతం చేసుకోగలిగితే గెలుపు అంత సులువుగా ఉంటుందన్నారు. ఓటు నమోదు చేయించడం ఎంత ముఖ్యమో, వారిని ఆ తేదీ, ఆ సమయంలో ఓటు వేసుకునేలా చూడవలసిన బాధ్యత అంతే ముఖ్యం అన్నారు.



## రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు పెనుగొండ ఇంచార్జ్ మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ తెలిపారు. ఆదివారం పరిగి మండలంలో మాజీ మంత్రి పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిగి మండల కేంద్రంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ రోజు రోజుకు మహిళలపై, బాలికలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని చిలమత్తూరు సంఘటన మరువకనే బద్వేలలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటన వెలుగులోకి వచ్చిందని, అత్యాచార ఘటనలోని నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆమె తెలిపారు. కూటమి సర్కారు వైపల్యం వల్లనే మహిళలకు రక్షణ కరువైందని తెలిపారు. దిశ యాప్ , దిశ చట్టం తో దిశ పోలీస్ స్టేషన్ లతో సత్వర న్యాయం జరిగేదని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం వీటిని నిర్వీరేం చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి పెనుగొండ మండల కన్వీనర్ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్సిపి బీసీ నేతలు ప్రభాకర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ను అత్యాచారాంధ్రప్రదేశ్ గా మార్చారు : రోజా



**న్యూఢిల్లీ,:** ఆంధ్రప్రదేశ్ లో ఈ మధ్య కాలంలో నిత్యం హత్యలు, వివాదాలు, అత్యాచారాలు, తదితర సంఘటనలు నిత్యం చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఎక్కువగా మహిళలపై అత్యాచారాలు జరిగిన ఘటనలు చాలానే ఉన్నాయి. ఇటీవలే బహిర్భూమికి వెళ్లిన ఓ యువతిని అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన తెలిసిందే. అలా నిత్యం ఎక్కడో ఒక చోట రాష్ట్రంలో మహిళలపై దారుణాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. నిన్న కడప జిల్లా బద్వేల్ లో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థిని పై యువకుడు పెట్రోల్ పోసీ నిప్పంటించడంతో చికిత్స పొందుతూ ఇవాళ మరణించింది. దీంతో కుటుంబ సభ్యులు నిందితుడినీ ఉరి తీయాలని డిమాండ్ చేస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోవాలని హెూంమంత్రి అనిత, సీఎం చంద్రబాబు హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఘటన పై మాజీ మంత్రి రోజా స్పందిస్తూ.. సంచలన వ్యాక్యలు చేశారు. బద్వేల్ లో ఉన్మాది దాడిలో యువతి చనిపోయిందని ఫైర్ అయ్యారు. మీడియాతో బాధితురాలి తల్లి మాట్లాడిన వీడియోను ట్విట్టర్ లో పోస్ట్ చేసిన ఆమె రోదిస్తున్న కన్నతల్లి గర్భశోకం మీ చెవులకు వినిపిస్తుందా చంద్రబాబు, అనిత, పవన్ కళ్యాణ్. రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణలేదు.. వరుస మానభంగాలు, హత్యలతో అత్యాచారాంధ్రప్రదేశ్ గా మార్చేశారని పేర్కొన్నారు.

## ఈవీఎంలపై ఎలన్ మస్క్ మరోసారి సంచలన వ్యాఖ్యలు..



ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌ను ఉపయోగించాలని ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడు ఎలన్ మస్క్ సమర్థించారు. అంతేకాదు ఓటింగ్ మెషీన్‌పై కూడా ఆందోళన కరమైన అంశాన్ని పంచుకున్నారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చని ఆరోపించారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న తరుణంలో మస్క్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారతదేశంలో కూడా ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) విషయంపై గతంలో మస్క్ అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పెన్సిల్వేనియాలో జరిగిన డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ.. ఓటింగ్ యంత్రాలు ఎన్నికలను రిగ్ చేస్తున్నాయన్నారు. డొమినియన్ ఓటింగ్ యంత్రాలపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ యంత్రాలను ఫిలడెల్ఫియా, మారికోపా కౌంటీలలో ఉపయోగిస్తున్నారని, అయితే చాలా ఇతర ప్రదేశాలలో ఉపయోగించలేదని ఆయన చెప్పారు. ఇది యాదృచ్ఛికంగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లను మాత్రమే ఉపయోగించాలని, వాటిని చేతితో లెక్కించాలని కోరారు. "నేను సాంకేతిక నిపుణుడిని. నాకు కంప్యూటర్ల గురించి బాగా తెలుసు. నేను కంప్యూటర్ ప్రోగ్రామ్‌ను విశ్వసించనను. ఎందుకంటే దానిని హ్యాక్ చేయడం చాలా సులభం. పేపర్ బ్యాలెట్ విషయంలో ఆ అవకా లేదు. ప్రజాస్వామ్య దేశాలలో పేపర్ బ్యాలెట్ ఆధాశం లేదు. ప్రజాస్వామ్య దేశాలలో పేపర్ బ్యాలెట్ ఆధారంగానే ఎన్నికలు నిర్వహించాలి" అని మస్క్ అభిప్రాయపడ్డారు. కాగా.. ఈ సారి ఎన్నికల్లో ఎలన్ మస్క్ రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుదారుగా నిలిచారు. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ట్రంప్ రాజకీయ కార్యాచరణ కమిటీకి 75 మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చారు.

## వైరల్ వీడియోపై బీజేపీ క్లారిటీ.. అస్సలు ఏం జరిగిందంటే..!



**హైదరాబాద్, :** గ్రూప్ -1 వాయిదా వేయాలని.. జీవో నంబర్ 29ని రద్దు చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం గ్రూప్-1 మెయిన్స్ నిర్వహిస్తామని చెబుతోంది. దీంతో అభ్యర్థులు ఆందోళనకు దిగుతున్నారు. వీరికి బీఆర్ఎస్, బీజేపీ మద్దతుగా నిలుస్తున్నాయి. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి గ్రూప్-1 అభ్యర్థులకు అండగా నిలిచారు. వారికి మద్దతుగా నిరసన తెలిపారు. గ్రూప్-1 అభ్యర్థులను కలిసిన బండి.. అక్కడి నుంచి సచివాలయానికి వెళ్లాలనుకున్నారు. ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం అభ్యర్థులతో పాటు సెక్రటేరియట్ వెళ్తున్న క్రమంలో మంత్రిని పోలీసులు అడ్డుకున్నారు. ఆయన్ను బీజేపీ ఆఫీస్ కు తరలించారు. బండి సంజయ్ అడ్డుకున్న క్రమంలో సంజయ్ కారు లోకి గుంజు, కారులోకి గుంజు అంటున్న వీడియో బీఆర్ఎస్ వాళ్లు సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అయితే కారులోకి గుంజకు అని బండి సంజయ్ అన్నట్లు బీజేపీ వాళ్లు చెబుతున్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలను బీఆర్ఎస్ వాళ్లు వక్రీకరించి.. దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు ఏసీ రూమ్ ల్లో ఉంటూ బయటకు వచ్చి కొట్లాడే వారిపై అసత్య ప్రచారం చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గ్రూప్స్ అభ్యర్థులు చేస్తున్న న్యాయ పోరాటాన్ని పక్క దారి పట్టేలా బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందని విమర్శించారు. తనను గుంజకు అని చెప్తే, కారులోకి గుంజమని ఆయనే చెప్పారని గలాబీ శ్రేణులు ప్రచారం చేయడం దారుణమన్నారు. రహస్య స్నేహితుడు కాంగ్రెస్‌ను రక్షించడానికి రంగంలోకి దిగి అశోక్‌నగర్‌లో ఆడిన మీ దొంగ నాటకాలను లైవ్‌లో కెమెరాల సాక్షిగా దేశమంతా చూసిందన బీఆర్ఎస్ కౌంటర్ ఇచ్చింది. కాగా గ్రూప్-1 మెయిన్స్ నిర్వహించి తీరుతామని ప్రభుత్వం చెబుతోంది. జీవో నంబర్ 29 తో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు నష్టం వాటిల్లుందని అభ్యర్థులు ఎంత మొత్తుకున్న ప్రభుత్వం ముందుకెళ్లడంశారు. కాంగ్రె దారుణమని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బహుజనులను మోసం చేస్తుందని అన్నారు. జీవో నంబర్ 29 రద్దు చేస్తే న్యాయపరమైన సమ్యలు వస్తాయని ప్రభుత్వం వారు చెబుతున్నారు.

## రాష్టానికి సీఎం ఉన్నారా లేరా..
## చంద్రబాబుపై వరుదు కళ్యాణి ఆగ్రహం




అమరావతి : మహిళపై హత్యలు, అగాయిత్యాలు జరుగుతుంటే సీఎం చంద్రబాబు, హెూం మంత్రి అనిత సంతాపాలు తెలిపి చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి. బద్వేల్‌లో కాలేజీ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడి, ఆపై పెట్రోల్ పోసిన ఘటనపై వరుదు కళ్యాణి విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై వరుదు కళ్యాణి మాట్లాడుతూ.. ఆడపిల్లల ప్రాణాలు గాలిలో దీపంలా ఉన్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా, సీఎం , డిప్యూటీ సీఎం, హెూం మంత్రి, డీజీపీ ఉన్నారా? లేరా? అని ప్రశ్నించారు. ప్రతి రోజూ మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయి. ఆడపిల్లను పెట్రోల్ పోసి చంపితే ఎందుకు ఆ కుటంబాన్ని ఎందుకు పరమర్శించలేదు. కూటమికి ఎందుకు ఓట్లు వేశామా అని మహిళలు భాద పడుతున్నారు. రాష్ట్రంలో ఆన్ పిట్ హెూం మంత్రి ఉన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా అనే అనుమానం కలుగుతుంది. మహిళపై హత్యలు అగయిత్యాలు జరుగుతుంటే సీఎం చంద్రబాబు, హెూం మంత్రి సంతాపాలు తెలిపి చేతులు దులుపుకున్నారు. వీకెండ్ అయితే చాలు పక్క రాష్ట్రాలకు సీఎం, డిప్యూటీ సీఎం వెళ్ళిపోతున్నారు. దిశా యాప్ ఉంటే మహిళపై దాడులు జరిగేవి కాదు. రాజకీయ దురుద్దేశంతో దిశా యాప్ పోలీస్ స్టేషన్‌లను నిర్వీర్యం చేశారు. ఆడపిల్లను బైటకు పంపాలంటే తల్లి దండ్రులు భయపడుతున్నారు.

# భారత్‌ని తక్కువ అంచనా వేయొద్దు!



కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రవర్తనా తీరు భారతదేశంతో కెనడా దేశ దౌత్య సంబంధాలను పూర్తిగా దిగజార్చిందని చెబితే సత్య దూరం కాదేమో! ఆ తీరును పరిశీలిస్తే-అమెరికా నిఘా విభాగం సిఐఏ ఆడిస్తున్న ఆటలో ఆయన ఆట బొమ్మగా మారినట్లు స్పష్టం అవుతుంది. ఖలిస్తాన్ ఏర్పాటు వాది హర్దీప్ సింగ్ నిజ్జర్‌ను 2023 జూన్ 18లో కెనడాలోని టొరంటో నగరంలో ఎవరో హత్య చేశారు. ఈ హత్య భారత ప్రభుత్వ ప్రమేయంతో జరిగిందని నిరాధార ఆరోపణలను జస్టిన్ ట్రూడో అంతర్జాతీయ మీడియా ముందు ప్రకటించడం అసాధారణ విషయం. ఆయన ప్రకటనపై అమెరికా సపోర్టుగా మాట్లాడం పలు అనుమానాలకు దారితీసింది. భారతదేశంలో జాతీయవాద ప్రభుత్వం కేం ద్రంలో అధికారంలో ఉండడం అమెరికా ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. మోడీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి భారతదేశంలోని ఎన్జీవోల ద్వారా దుష్ప్రచారాన్ని అమెరికా ప్రభుత్వ సంస్థలు, మోడీ వ్యతిరేక ప్రతిపక్షాలు కొనసాగిస్తూనే ఉన్నాయి. తెరచాటుగా అమెరికా చేసే ప్రయత్నాలను మోడీ ప్రభుత్వంలోని వ్యూహకర్తలు పటాపంచలు చేయడం అమెరికా ప్రభుత్వానికి, భారతదేశానికి వ్యతిరేకంగా పనిచేసే ఎన్జీవోలకు మింగుడు పడని విషయం. భారతదేశంలో రైతు ఉద్యమానికి మద్దతుగా సిక్కు ఏర్పాటు వాద సంస్థలు, జార్జ్ సోరోస్ ద్వారా నడపబడే అంతర్జాతీయ ఎన్జీవో లు నిలిచిన విషయం దేశ ప్రజలకు తెలుసు.

### కెనడా సిక్కుల వలలో ట్రూడో

కెనడాలో ట్రూడో ప్రభుత్వ మనుగడకు సిక్కు ప్రజలు, ప్రతినిధుల మద్దతు చాలా అవసరం. ప్రపంచంలో అత్యధికంగా సిక్కులు ఉండే దేశం కెనడా. ఆ దేశంలో ఎవరు ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నా అక్కడ నివసిస్తున్న సిక్కుల మద్దతు చాలా అవసరం. రైతు ఉద్యమం వెనుక సిక్కు ఏర్పాటు వాద శక్తులు బలంగా పనిచేస్తున్నాయనేది వాస్తవం. రైతు ఉద్యమం ముసు గులో 2022 రిపబ్లిక్ డే రోజు ఎర్రకోటపై ఖలి స్తాన్ జెండా ఎగరవేయడం, 62 మంది పోలీసు ల తలలు పగలగొట్టడం ఈ శక్తుల పనే. దీనిని దృష్టిలో ఉంచుకొని, కెనడా ప్రధాని రైతు ఉద్యమకారులకు మద్దతుగా మాట్లాడడం భారత అంతర్గత వ్యవహారాలలో వేలు పెట్టడమే!

### ఎన్డీఏ ప్రభుత్వాన్ని తేలిగ్గా చూస్తే..

వాస్తవంగా అమెరికా ప్రభుత్వం, ఆ ప్రభుత్వం చేత ఆడించబడుతున్న కెనడా ప్రధాని ట్రూడో భారతదేశాన్ని పరిపాలిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని తక్కువ అంచనా వేయడం పెద్ద తప్పిదం. ఈ తప్పిదంలో భాగంగానే నిజ్జర్ హత్యపై భారత దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం, ఇటీవల ఆరుగురు భారత దౌత్య అధికారులను బహిష్కరించడం. అమెరికా ప్రభుత్వం జస్టిన్ ట్రూడోను భారతదేశానికి వ్యతిరేకంగా నిలపడం, బంగ్లా దేశ్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చడానికి సహకరించడం, అక్కడ మత ఛాందసవాదులతో చేతు లు కలిపి, హిందువులపై దాడులు చేయించడం వెనుక ఆ దేశ ప్రయోజనాలు చాలా ఉన్నాయి. అమెరికా ప్రభుత్వం ఆయిల్ లాబీయింగ్‌ను మోడీ ప్రభుత్వం తృణీకరించడం, రష్యా, ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిని భారతదేశానికి అనుకూలంగా మలచుకుని, అమెరికన్ డాలర్ స్థానంలో భారత్ రూపాయి మారకంతో రష్యా నుండి క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకోవడం భారతదేశ ఆర్థిక అభివృద్ధికి పరిపుష్టిని కలిగించే విషయమే. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం చేసిన కృషిని మోడీ వ్యతిరేక రాజకీయ పక్షాలు, ఆయనకు వ్యతిరేకంగా పనిచేసే మీడియా, దేశ వ్యతిరేక ఎన్జీవోలు ఒప్పుకోవు. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి.

### ఈ చిలకపలుకుల లక్ష్యం ఏమిటి?


మోడీని వ్యతిరేకించే అన్ని శక్తుల అసలు లక్ష్యం భారతదేశంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించ డం, అమెరికా అంతర్జాతీయ రాజకీయాలకు అనుకూలమైన ప్రభుత్వాన్ని ఢిల్లీలో ఏర్పాటు చేయడం. కాంగ్రెస్ నాయకుడైనా రాహుల్ గాం ధీని అమెరికాకు రప్పించడం, భారతదేశంలో మైనారిటీల జీవించే హక్కులను మోడీ ప్రభు త్వం కాలరాస్తుందని, సిక్కు ప్రజలు తలపాగాను, చేతికి కడియాన్ని ధరించడానికి కూడా భారతదేశంలో హక్కు లేదని, భారత ప్రభుత్వ సంస్థలు ప్రజాస్వామ్యయుతంగా నడవడం లేదని అంతర్జాతీయ మీడియా ముందు చిలుక పలుకులు పలికించడం అమెరికా ప్రభుత్వం పనే. ఈ దేశం నాది, ఈ దేశానికి నేను వారసున్ని అనే భావన ఉన్న జాతి హితైషులందరికీ అమెరికా కుట్రపూరిత ఆలోచనలు బాగా తెలుసు! ఇక ఓటును అమ్ముకునే ఓటర్లకు మాత్రం ఈ విషయంలో ఎలాంటి ఎరుక లేదు.

# ఓటరంటే ఒక్కరోజు మహారాజేనా?

సామాన్యుడా.. నీవు ఒకే ఒక్కరోజు మహారాజువి! ఆ ఒక్క రోజులో నువు తారాజువ్వలా వెలిగిపోతావ్. ఆ రోజునే నువ్వు రారాజులా మెరిసిపోతావ్. ఆ రోజునే వందేళ్ల సంతోషానికి శ్రీమంతుడివి. ఆ అనుభూతితో మురిసిపోతావ్. తన్మయత్వంతో నిన్ను నీవు మైమరిచిపోతావ్. అదే నువ్వు ఓటు వేసే రోజు. ఓటుకు నిన్ను నీవు అమ్ముకునే రోజు. తలకు మించి తట్టెడు బాధల్లో వుండే నీవు హక్కులన్నీ పోగొట్టుకున్నావ్. ప్రశ్నించే హక్కు ఎక్కడా లేదు. పొరపాటున కూడా ఎన్నికల్లో కనీసంగా, కనిష్టంగా పంచాయితీ బోర్డు మెంబర్‌గా కూడా పోటీ చేయలేవు. ఎందుకంటే నీ దగ్గర ఓట్లుకొనే సొమ్ములేవ్. ఆ సొమ్ములున్న ఆసామీ నిలబెట్టే బొమ్మ నీవు. నిలబెట్టే హక్కు వారిది, గెలిపించే హక్కు వారిది. కూర్చునే హక్కు మాత్రం నీకు లేదు, కేవలం నిలుచునే హక్కుకే నువ్వు పరిమితం. పరిధులు దాటి మాట బయట వదిలావో తోకలు కత్తిరిస్త్రారోయ్. లిక్కర్ షాపుకు దరఖాస్తు చేయాలంటే రెండు లక్షలుండాలి... డిప్ దక్కకుంటే ఆ లక్షలు వదులుకోవాల్సిందే.. ఇది సామాన్యుడికి సాధ్యమయ్యేదేనా? దరఖాస్తు సొమ్ము వెనక్కి ఇచ్చేది లేదనడం ప్రజాస్వామ్యమా? అంటే మామూలు ప్రజలెవ్వరూ బ్రాందీ షాపుకు యజమాని కావాలనుకోవడం దుస్సాహసమే! వేలమంది ఒక్కటై దరఖాస్తు చేసినా చీటీ నిన్ను వరించదు. అదొక గారడీ. ఆ చీటీలన్నింటిలో అధికార బ్రహ్మలచే కలిమిగల వాళ్ల పేర్లు, కావల్సినోళ్ల పేర్లు రాసి పెట్టపెడతాయ్. లాటరీ తీసిన చేతుల్లో ఏమీ వుండదు, త్రిశంకు స్వర్గం నుంచి వచ్చిన పేర్లవి. అరే నాయనా... నువ్వు తాగుబోతువు కావడానికే, కిక్కు ఎక్కించుకోవడానికే నీకు హక్కు. తాగి తల తిరిగి మెదడు మొద్దుబారి పిచ్చోడిలా రోడ్ల వెంట తిరిగేందుకే నీకు హక్కు. ఆదమరిచి అర్ధరాత్రి దాకా తిరక్కురోయ్! పోలీసులకు తిక్కరేగితే కేసు పెట్టి తెల్లవారే దాకా లోపలేస్తారు జాగ్రత్త.

### సేవకుడివి... నీకెందుకు కుటుంబం?

సామాన్యుడా! నువ్వు ఈ మట్టి నుంచి వచ్చావ్. తిరిగే మట్టిలోకే వెళ్తావ్. నువ్వు పుట్టింది మాన్యులకు సేవలు చేయడానికే. నీకు ఆలోచనలుండకూడదు. ఈ దేశంలో నీవొక భౌతిక వస్తువు. నీ గురించి గానీ నీ కుటుంబం గురించి కానీ ఆలోచించే హక్కు నీకు లేదు. ఈ ప్రకృతిలో నీవు పుట్టింది ధనికులకు దాస్యం చేయడానికే! నీ బిడ్డల జీతాలు, జీవితాలు కూడా అందుకే. నీకు సొమ్ములెందుకు? అసహజమైన సోకులెందుకు? నిలువ నీడలేని నీకు ఊహలెందుకు? విలాసాలపై మోజులెందుకు? నిర్జనాకాశంలో షికార్ల కోరికలెందుకు?




నీవు ఒకే ఒక్కరోజు మహారాజువి! ఆ ఒక్కరోజులో నువు తారాజువ్వలా వెలిగిపోతావ్. ఆ రోజునే నువు రారాజులా మెరిసిపోతావ్. ఆ రోజునే వందేళ్ల సంతోషానికి శ్రీమంతుడివి. ఆ అనుభూతితో మురిసిపోతావ్. తన్మయత్వంతో నిన్ను నీవు మైమరిచిపోతావ్. అదే నువు ఓటు వేసే రోజు. ఓటుకు నిను నీవు అమ్ముకునే రోజు. తలకు మించి తట్టడు బాధల్లో ఉండే నీవు హక్కులన్నీ పోగొట్టుకున్నావ్. కనీసం నువ్వు అందంగా పుట్టి సినిమా యాక్టరువై వున్నా నీ చుట్టూ వుండే పిచ్చి జనం నీకు ఓట్లేసే వారేమో? నువ్వు టికెట్ తీసుకొని రెండు గంటల సేపు అనిర్వచనీయ ఆనందాన్ని, మధ్యలో విషాదపు గుళికలకు నాలుగు కన్నీటి చుక్కలు విడిచేందుకే తప్ప మరెందుకూ యజమానిని కావు.

### భాగ్యం కలవాడిదే భోగం!

అయినా నీకు అందమెలా వస్తుంది? ఈ దేశపు మూలవాసులకు, దాస్య మూకలకు అందచందాలెలా అంటుతాయ్. నాసిరకం అంగడి సరుకులతో, మూసీ నదుల్లాంటి మురికి కాలవల సందు గొందుల్లో తిరుగాడే నీకు సహజ సౌందర్యమే తప్ప సినిమా యాక్టర్ వయ్యే అంగాంగ సౌందర్య సౌష్టవాలు నీకెలా సంక్రమిస్తాయి? నీవేమైనా దివ్యౌషధం సేవించే మహామనిషివా? కాబట్టి నువ్వు దాసి కొడుకువైనా పర్వాలేదు, కాసులు కలవాడే అయ్యుండాలి. నీ సంపాదన కార్పొరేట్ ఉత్పత్తులను కొనడానికే. నీ అర్జన జబ్బొస్తే ఆస్పత్రులకు ఫీజులు కట్టడానికి. నీ బిడ్డల ఇంగ్లీషు చదువులకు మూల్యం చెల్లించడానికి. నువ్వు పుట్టింది బిల్లులు కట్టడానికి. నువు పెరిగేది జీఎస్టీ కట్టడానికి. నీ కన్నుల్లో కారే నీరు, నీ శరీరం నుంచి జారే స్వేదం ఈ భూమ్మీదకు జాలువారేదే. కాబట్టి కనీసం నీ కన్నీరు, నీ స్వేదం ఇంకి ఆవిరి కావాల్సిందే. అది కూడా నీకు సొంతం కాదు.

### ఊహల్లోనూ యజమాని కాలేవ్!

కొండల మీద ఎత్తులు, అక్కడి నుంచి దిగజారే జలపాతాలు, అక్కడి చెట్ల సంపద, అడవి కాచిన వెన్నెల అన్నీ సోయగాలకు చిరునామాలే! ఆ భూతల స్వర్గానికి నువ్వే ఒకప్పుడు రాజువి, మంత్రివి, సామంతుడివి. కానీ ఇప్పుడు వాటికి నువు యజమానిని కావు. కావాలని వూహల్లో కూడా ఎప్పుడూ అనుకోకు. నాగరికత, చట్టాలు, పెరిగే ధరలూ, కొత్తరోగాలతో వచ్చే చావులూ, నిబద్ధత లేని పాలన నీ హక్కులను ఎప్పుడో ఊచకోత కోశాయి. పరాయి పాలన నుంచి బయటపడిన నువు విముక్తం కానీ ఓటున్న మనిషివి. అసలుసిసలు పరాన్న జీవిని. కూలీన సంస్కృతిలో అలంకృత ప్రాణివి. పుట్టుకే నీ చేతుల్లో ఉంటుంది. నీ బ్రతుకు, నీ చావు అన్యాక్రాంతం. తెల్ల, నల్ల కోట్ల సమాగమంతో సాగుతున్న విశృంఖల దోపిడీ సమాజంలో నువ్వెక్కడ ఎదుర్కొంటావ్? విశ్వరూపం దాల్చిన అవినీతిని ఢీకొని నిలబడగలవా?

### కళ్లు తెరిచే ముందే జీవితం ముగింపు

కులాలు, మతాలు, జాతులు, వర్ణాలు, దేవుళ్ళూ, సైతాన్లు వంటి కొందరు సృష్టించిన అధ్యాయంలో నువు అ....ఆ...లు నేర్చుకునే నిత్య విద్యార్థివి. గాండ్రించి ఉమ్మేసినా పీఠాలు వదలని నేతలు, వారికి కవచంలా కాపాడే మతాల దేరాలు, విభూది బాబాలు, దేశాలు... సరిహద్దులు ...ప్రహసనంగా సాగే ఎన్నికల బ్యాలెట్లు, అక్రమార్జిత డొనేషన్లతో పునీతమయ్యే పాలకులు... బ్యాంక్ బ్యాలెన్సులు... వంటి వైకుంఠపాళీలో నిన్ను కుబుసం విడవని మిన్నాగులు మింగేస్తాయ్. సిద్ధాంత నిబద్ధత లేని రాజకీయ దుర్వాసనను నువ్వెప్పటికీ పసిగడతావో. నువ్వు ఎప్పటికో కళ్లు తెరుస్తావ్? ఈలోపు వందేళ్లనుకునే నీ జీవితం అర్ధ శతకంలోపే ముగిసిపోతుంది. నీ కలలు, కన్నీళ్లు, నీ ఊహలు, నీ ఊసుల చిత్రాలు చిద్రమై చరిత్ర రాయని అక్షరాలుగా మాయమవుతాయి.

# ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం

ఒసిలకే ఇడబ్ల్యుఎస్ అన్నప్పుడు ఓపెన్ కేటగిరీ 50 శాతంలో నుంచే ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు 10 శాతం తీయాలి. కానీ మొత్తం 100%లో 10 శాతం తీయడం అంటే అన్యాయంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసిల పోస్టులను లాగేసుకుని ఒసిలకు ఇచ్చినట్లు కాదా? ఈ మధ్యనే ఈ విషయంపై మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ఒక నిబంధన, అగ్రవర్గ కులాలకు ఒక నిబంధనా? ఉపకార వేతనాలు పొందాలంటే ఎస్‌సిలకు రెండు లక్షల ఆదాయం, ఎస్‌టిలకు రెండు లక్షల ఆదాయం, బిసిలకు 3 లక్షల ఆదాయం ఉండేట్లు మాత్రమే ఆదాయం సర్టిఫికెట్స్ ఉండాలంటారు. అప్పుడే ఆయా సర్టిఫికేట్లు చెల్లుబాటు అవుతాయంటారు. అగ్రవర్ణ కులాలకు మాత్రం ఇడబ్ల్యుఎస్ సర్టిఫికెట్స్ కోసం రూ. 8 లక్షల ఆదాయం వరకు అనుమతించారు. ఇది ఏ న్యాయసూత్రాల ప్రకారం సమంజసం. ఇది ఆర్టికల్ 14కు విరుద్ధం కాదా? ఒక జిల్లాలో 6వ ర్యాంక్ వచ్చిన బిసి(డి) అబ్బాయికి స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రంలో ఉద్యోగం రాలేదు. కానీ 42 వ ర్యాంకు వచ్చిన ఒసి అబ్బాయికి ఉద్యోగం వచ్చింది. అదే జిల్లాలో 61వ ర్యాంకు వచ్చిన ఎస్‌సి అమ్మాయికి జాబ్ రాలేదు. 452వ ర్యాంకు వచ్చిన ఒసి అమ్మాయికి జాబ్ వచ్చింది. మరొక జిల్లాలో 70వ ర్యాంక్ వచ్చిన రవళి బిసి(బి) అమ్మాయికి ఉద్యోగం రాలేదు. 180వ ర్యాంక్ వచ్చిన ఒసి అమ్మాయికి ఉద్యోగం వచ్చింది. ఇంకో జిల్లాలో 70వ ర్యాంక్ వచ్చిన బిసి(డి) అబ్బాయికి జాబ్ రాలేదు. కానీ 385 ర్యాంక్ వచ్చిన ఒసి అబ్బాయికి జాబ్ వచ్చింది. మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్, సూర్యాపేట, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, మెదక్, ఆదిలాబాద్, నల్గొండ ఇలా 33 జిల్లాలో ఇదే పరిస్థితి. ఇవి ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ వల్ల ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు జరిగిన అన్యాయానికి కొన్ని ఉదాహరణలు. రాష్ట్ర వ్యాప్తంగా 11 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయగా ఇడబ్ల్యుఎస్ 10% రిజర్వేషన్స్ వల్ల బిసి, ఎస్‌సి, ఎస్‌టి, బిడ్డలకు, ముఖ్యంగా బిసి బిడ్డలకు రావల్సిన 11 వందల ఉద్యోగాలు రాకుండాపోయాయి. కొత్తప్రభుత్వం ఉద్యోగ నియామకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి మొత్తం 30,000 ఉద్యోగాలు భర్తీ చేస్తే, ఇడబ్ల్యుఎస్ 10% రిజర్వేషన్స్ వల్ల 3000 ఉద్యోగాలు ఎస్‌సి, ఎస్‌టి, బిసి బిడ్డలు కోల్పోయారు. అంటే బిసి బిడ్డల నోటికాడి కూడును అన్యాయంగా ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ పేర అగ్రకులాల పిల్లలకు కట్టబెట్టారు. ఈ నష్టానికి కారకులెవరు? ఈ విధానాన్ని తెచ్చిన పాలకులు దీనిని ఎలా సమర్థించుకుంటారు? ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి రిజర్వేషన్లు ఎక్కడైనా ఉన్నాయా? ఏ దేశ రాజ్యాంగమైన ఇలాంటి విధానాన్ని అనుమతిస్తుందా? ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం కాదా? తరతరాలుగా దోపిడీకి గురైన కులాలకు, సామాజికంగా వివక్షకు గురైన కులాలకు, విద్యాపరంగా, సామాజికంగా వెనకబడిన కులాలకు రాజ్యాంగ నిర్మాతలు సామాజిక కోణంలో సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిందే రిజర్వేషన్ విధానం. నిజానికి రాజ్యాంగ రచనలో బిసిలకు అన్యాయమే జరిగింది. ఎస్‌సి, ఎస్‌టిలతో పాటే బిసిలకు రిజర్వేషన్లు ఆనాడే లభించాల్సింది. అంబేద్కర్ ఆ ప్రయత్నం చేసినప్పటికీ అగ్రకులాలతో నిండిన రాజ్యాంగ సభ ఆ ప్రయత్నాలను అడ్డుకుంది. రాబోయే ప్రభుత్వాలు ఇతర వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం తగు చర్యలు తీసుకోవాలని మాత్రమే రాజ్యాంగం పేర్కొంది. 1950 నుంచి బిసిలు పోరాటం చేస్తే కాక కాలేశ్వర్ కమిషన్ వేసి, రిపోర్ట్‌ను కోల్డ్ స్టోరేజీలో పెట్టారు. జనతా ప్రభుత్వం బిసిల స్థితిగతుల అధ్యయనానికి మండల కమిషన్‌ను నియమించినప్పటికీ రిపోర్టు ఇచ్చే నాటికి ప్రభుత్వం కూలిపోవడంతో ఆ నివేదికను అట్టకెక్కించారు. చివరకు విపి సింగ్ ప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్లు అమలు చేస్తే విపి సింగ్ ప్రభుత్వాన్ని కూల్చివేశారు. 40 సంవత్సరాలు పోరాడితే గాని బిసిలకు రిజర్వేషన్లు రాలేవు. ఆ ఫలాలు ఇప్పుడిప్పుడే అందుకొని ఓపెన్ కేటగిరిలో పోటీపడుతున్నారు బిసి బిడ్డలు. నాడు బిసి రిజర్వేషన్లను వ్యతిరేకించిన ఆ పార్టీయే ఏ రకమైన పోరాటం చేయకపోయినా, కమిషన్ రిపోర్టు లేకపోయినా, ఏకపక్షంగా మెజార్టీ ఉందని, రాజ్యాంగాన్ని సవరించి ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను తీసుక వచ్చి ఇప్పుడిప్పుడే ఓపెన్ కేటగిరిలో పోటీపడుతున్న బిసి బిడ్డల నోట్లో మట్టికొట్టింది. తానతందానా అన్నట్లు బిసి కమిషన్లు సూచించిన విధంగా బిసి రిజర్వేషన్లు పెంచమంటే 50% సీలింగ్ విధించిన న్యాయశాఖ ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్స్ ద్వారా 50% సీలింగ్ దాటిన రిజర్వేషన్లను సమర్థించడం విస్మయానికి గురిచేసింది. ఇడబ్ల్యుఎస్ అమలుకై విద్యా సంస్థల్లో ప్రత్యేకంగా 10% సీట్లను పెంచుతామని తద్వారా ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు నష్టం జరగదని నమ్మపలికిన కేంద్రం ఎన్ని విద్యా సంస్థల్లో 10 శాతం సీట్లు పెంచింది? సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టిస్తం అన్న కేంద్రం ఏ శాఖలో ఎన్ని పోస్టులు సృష్టించింది? ఇడబ్ల్యుఎస్ అమలు చేస్తున్న రాష్ట్రాలు ప్రత్యేక సీట్లు, సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించే అమలు చేస్తున్నాయా? మన రాష్ట్రంలో వైద్య విద్యాసంస్థలో ఏమి జరిగింది? ప్రత్యేక సీట్లలో, సూపర్ న్యూమరీ పోస్టుల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి కులాలకు వాటా వుండదా? ఆర్థిక ప్రాతిపదికన ఇచ్చినప్పుడు ఇడబ్ల్యుఎస్ ఒసిలతో పాటు ఎస్‌సి,ఎస్‌టి, బిసిలకు కూడా వర్తింపజేసిన కొంత న్యాయంగా అనిపించేది. అలా కాకుండా ఎస్‌సి, ఎస్‌టి, బిసి రిజర్వేషన్ వర్తిస్తే ఇడబ్ల్యుఎస్ వర్తించదని ప్రత్యేక నిబంధన పెట్టి ఒసి పక్షపాతాన్ని చాటుకుంది ఇడబ్ల్యుఎస్ తెచ్చిన ఆ పార్టీ.



## 21 నుంచి గ్రూపు-1 పరీక్షలు జరుగుతాయి



హైదరాబాద్ : తెలంగాణలో అనుకున్న సమయానికే గ్రూపు-1 పరీక్షలు జరిగి తీరుతాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడారు. అభ్యర్థులు విపక్షాల ట్రాప్ లో పడి.. జీవితాలను ఆగం చేసుకోవద్దని సీతక్క సూచించారు. నిరుద్యోగులను నిండా ముంచి పదేళ్లు కాలయాపన చేసిన బీఆర్ఎస్ నేతలు రోడ్డెక్కి నిరసనలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇదిలా ఉండగా.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు సర్వం సిద్ధమైంది. పరీక్షలు యథాతథంగా కొనసాగుతాయని టీజీపీఎస్సీ కమిషన్, ప్రభుత్వం చెబుతోంది. ఈ నెల 21 నుంచి గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 27వ తేదీ వరకు జరగనున్నాయి. ఇదే సమయంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించినా వారికి అనుకూలంగా తీర్పు రాకపోవడంతో అధికారులు పరీక్షకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం అధికారులు తెలంగాణ వ్యాప్తంగా 46 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత వారం రోజులుగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని అభ్యర్థులు ఆందోళన చేపడుతున్నారు. మరోవైపు రేపు సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుండంతో గ్రూపు-1 పరీక్ష పై చాలా ఉత్కంఠగా సమాచారం కోసం ఎదురు చూస్తున్నారు అభ్యర్థులు.

## శ్రీవారి ఆర్జిత సేవలు రద్దు- కారణం ఇదే



**అమరావతి,:** ఇంకొద్ది రోజుల్లో దీపావళి పండగ రాబోతోంది. ఈ నెల 31వ తేదీన దేశవ్యాప్తంగా దీవాళీ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకోనున్నారు ప్రజలు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్చుతూ సందడి చేయడానికి సిద్ధమౌతున్నారు. వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లతో మూడు రోజుల పాటు ఈ పండగను జరుపుకుంటుంటారు. ఛోటీ దీపావళి, మహాలక్ష్మి వ్రతం, గోవర్ధన పూజ, భాయ్ దూజ్ వంటి శుభ కార్యాలను నిర్వహిస్తుంటారు. తోడబుట్టిన వాళ్ల క్షేమాన్ని కోరుకుంటూ భాయ్ దూజ్‌ను జరుపుకొనే సంప్రదాయం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉంది. దీపావళి పండగ నాడు తిరుమలలో ఆస్థాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవారి ఆలయంలో ప్రత్యేకంగా దీపావళి ఆస్థానాన్ని ఏర్పాటు చేయనున్నారు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు. శాస్త్రోక్తంగా దీన్ని నిర్వహించడానికి ఇప్పటి నుంచే సన్నాహాలు చేపట్టింది. దీపావళి నాడు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఇందులో భాగంగా దేవేరులతో కలిసి శ్రీమలయప్ప స్వామివారు ఘంటా మండపానికి విచ్చేస్తారు. సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి శ్రీవిష్వక్సేనులవారిని కూడా మలయప్ప స్వామి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీనితో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేతుడై మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొంటారు. ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షిస్తారు. దీపావళి ఆస్థానం కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని అక్టోబరు 31వ తేదీన ఆర్జిత సేవలను టీటీడీ అధికారులు రద్దు చేశారు. తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. కాగా- తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శనివారం నాడు 80,741 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 31,581 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.45 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అయిదు కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 6 నుంచి 8 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లల్లో వేచి ఉన్న భక్తులకు టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.

## భారత్ షేక్ హసీనాని అప్పగించాలి, లేదంటే.. బంగ్లాదేశ్ వార్నింగ్..



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఆ దేశంలోని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ గురువారం ఆమెకు వారెంట్ ఇష్యూ చేసింది. ఈ ఏడాది జరిగిన రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనల్లో షేక్ హసీనా మానవత్వానికి వ్యతిరేకంగా ప్రవర్తించినట్లు, పలువురి చావుకు కారణమైనట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఆగస్టులో అక్కడి పరిస్థితులు హింసాత్మకంగా మారడంతో హసీనా తన ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. ఇదిలా ఉంటే, హసీనాను అప్పటించే ప్రయత్నాన్ని భారత్ అడ్డుకుంటే తీవ్ర నిరసన వ్యక్తం చేస్తామని బంగ్లాదేశ్ హెచ్చరించింది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంలో న్యాయ సలహాదారుగా ఉన్న ఆసిఫ్ నజ్రుల్ ఈ మేరకు భారత్‌ని హెచ్చరిస్తూ కామెంట్స్ చేశారు. నవంబర్ 18లోగా హసీనాతో పాటు 45 మంది సహ నిందితులను హాజరుపరచాలని అక్కడి కోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఆసిఫ్ గురువారం మాట్లాడారు. తమకు చాలా చట్టపరమైన ఏర్పాట్లు ఉంటాయని, అయితే "భారత్ దీన్ని నిజాయితీగా అర్థం చేసుకుంటే, హసీనా (బంగ్లాదేశ్‌కు) తిరిగి రావడానికి భారతదేశం ఖచ్చితంగా కట్టుబడి ఉంటుంది" అని అన్నారు. భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య ఇప్పటికే నేరస్తుల అప్పగింత ఒప్పందం కుదిరిందని చెప్పారు. విచారణ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత హసీనాని తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ అధికారికంగా కోరుతుందని నజ్రుల్ గత నెలలో మీడియాతో చెప్పారు. ఇదిలా ఉంటే, హసీనాకు ఆశ్రయం కల్పించడం ఒక హంతకుడికి, నేరస్థుడికి ఆశ్రయం కల్పించినట్లేనని హసీనా ప్రధాన ప్రత్యర్థి బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ సీనియర్ జాయింట్ సెక్రటరీ జనరల్ అడ్వకేట్ రుహుల్ కబీర్ రిజ్వీ అన్నారు. దౌత్యప్రక్రియ ద్వారా ఆమెను మేము బంగ్లాదేశ్‌కి తీసుకురావాల్సి ఉందని, ఆమె దాదాపుగా 200 కేసుల్ని ఎదుర్కొంటోందని చెప్పారు. హసీనా ప్రభుత్వ పతనం తరువాత దేశవ్యాప్తంగా చెలరేగిన హింసలో వందలాది మంది మరణించారు, జూలై మధ్యలో నిరసనలు ప్రారంభమైనప్పటి నుండి మరణించిన వారి సంఖ్య 1,000 కంటే ఎక్కువగా ఉంది.

## ఢిల్లీ ఒకప్పటి ముంబైలా తయారైంది : సీఎం అతిశీ



**న్యూఢిల్లీ,:** దేశ రాజధాని ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో సీఆర్పీఎఫ్ పాఠశాల వెలుపల పేలుడు కలకలం సృష్టిస్తోంది. ఈ ఘటన పై ఢిల్లీ సీఎం అతిశీ స్పందించారు. కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ తీవ్ర విమర్శలు చేశారు. దేశ రాజధాని నగరంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉన్నా.. పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఢిల్లీలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయనే విషయాన్ని బహిర్గతం చేసింది. శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం ఉంది. కానీ బీజేపీ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఢిల్లీలో అధికారంలో ఉన్న ప్రభుత్వం చేస్తున్న పనులకు అంతరాయం కలిగించడానికి మాత్రం తన సమయాన్నివినియోగిస్తోంది. దీంతో అప్పటి అండర్ వరల్డ్ ముంబయి లా ఢిల్లీ పరిస్థితి మారిందని తెలిపింది అతిశీ. బహిరంగంగానే తూటాలు పేలుతున్నాయి. గ్యాంగ్ స్టర్లు డబ్బు డిమాండ్ చేస్తున్నారు. వీటిని నియంత్రించే సామర్థ్యం బీజేపీకి లేదు అని ట్విట్టర్ వేదిక గా తీవ్ర ఆరోపణలు చేశారు ఢిల్లీ సీఎం అతిశీ. ప్రజలు పొరపాటున బీజేపీకి ప్రభుత్వ బాధ్యతలు అప్పగిస్తే.. ఆసుపత్రులు, విద్యుత్, నీటి సరఫరా వంటి సదుపాయాల్లో ఆటంకం కలిగే అవకాశం ఉందని తెలిపింది అతిశీ.

# ప్రజారోగ్యం కోసమే ప్రక్షాళన



పురాతన నాగరికతలు (నగరాలు) అన్ని నదీ లోయ కేంద్రంగానే విరాజిల్లాయి. అలాగే భాగ్యనగరం కూడా ముచుకుందా (మూసీ) నది ఒడ్డున వెలసి, నేడు విశ్వనగరంగా పేరొందింది. అనంతగిరి కొండల నుండి దాదాపు 240 కిలోమీటర్ల పొడవు గల ఈ నది గ్రేటర్ హైదరాబాదులో దాదాపు 50 కిలోమీటర్ల పొడవు ఉన్నది. మూసీకి వచ్చిన వరదల కారణంగా చివరి నిజాం రాజు ఉస్మాన్ అలీ ఖాన్, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలశయాలు నిర్మించగా శతాబ్ద కాలంగా నగరానికి తాగునీటిని, వ్యవసాయానికి సాగునీటినిచ్చారు. అలా మూసీ పెరిగిన జనాభా పరిశ్రమల కారణంగా నేడు కాలుష్య కోరల్లో చిక్కుకుంది. జలం సకల జీవరాశులకు ఆధారం. స్వచ్ఛమైన నీరు తాగడానికి, సాగు చేయడానికి ఉపయోగ పడటమే కాకుండా మొక్కలు, జీవరాశుల పెరుగుదలకు ఉపయోగపడుతుంది. ప్రజలకు మంచి ఆహారం లభిస్తుంది. తద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుంది. ప్రస్తుతం మూసీలో మురుగునీటి వలన తీర ప్రాంతాల్లో దోమల బెడద, విషపూరిత ఆహారపు పంటలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అందుకే మూసీ నదికి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని ప్రక్షాళన చేయాలని సంకల్పంతో ఉంది.

### మూసీ కలుషితం కావడంతో..

ప్రపంచంలో కాలుష్యమైన నదులలో మూసీది 22వ స్థానం. ఈ నది నగరంలోని నివాస స్థలాలలోని మురికినీటి వ్యర్థాలను, పరిశ్రమలు విడుదల చేసే వ్యర్థ రసాయనాలను తీసుకుని వెళ్లి వాడపల్లి దగ్గర కృష్ణా నదిలో కలుస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులు ఇదే నీటితో పంటలు సాగు చేస్తున్నారు. నది పరివాహక ప్రాంతాల్లోని భూగర్భ జలాలు కూడా కలుషితమయ్యాయి. ఈ ప్రాంతాల్లో భూమిపై పొరల్లో కాలుష్యం పేరుకుపోయింది. పరిశ్రమల నుండి విడుదలైన వ్యర్థాలలోని లెడ్, కాడ్మియం, క్రోమియం వంటి రసాయనాలు పండించే కూరగాయలు ఆకుకూరల్లోకి చేరుతున్నాయి. ఇవి తిని ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అదే విధంగా పశు పక్షాదులు కూడా ఈ నీటితో ఇబ్బందికి గురవుతున్నాయి. ఇక మూసీ నుండి వచ్చే దుర్గంధపు వాసనను పీల్చని నగరవాసి ఎవరూ ఉండకపోవచ్చు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కూడా నదుల కాలుష్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

### నదులు శుభ్రం చేయడం కొత్తకాదు..

ప్రపంచ సముద్రాలలోకి 60 శాతం వ్యర్థాలు ఆసి యా ఖండంలోని నదులలో నుండే వస్తున్నట్లు తెలిపింది. ఫిలిప్పీన్స్ దేశ ప్రభుత్వం పాసిజ్ నదికి పునరుజ్జీవం పోసింది. ఇండోనేషియా, చైనాలో నదులతో పాటు అర్జెంటీనాలోని మాటాంజ నదిని మురికి నీటి నుండి విముక్తి పొందేలా చేశారు. నదులను శుభ్రపరచడానికి వరల్డ్ బ్యాంకు లోన్ ఇస్తుంది. మూసీ ప్రక్షాళనకై గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలకోట్ల రుణం తీసుకువచ్చింది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కూడా నెలకొల్పింది. కానీ కార్యచరణ రూపం దాల్చింది మాత్రం శూన్యం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన ప్రణాళికతో సర్వే చేయించి పేదలు నష్టపోకుండా ప్రణాళికలు రచిస్తోంది. నదులను శుభ్రం చేయడం అనేది భారతదేశంలో నూతన అధ్యాయం ఏమి కాదు. నమామి గంగా పేరుతో గంగానదిని, గుజరాత్‌లో స్వచ్ఛ్ సబర్మతి పేరుతో, తెలినిరోరుకుం నవకేరళం పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నదులను శుభ్రం చేశాయి. కానీ కొందరు బీజేపీ పార్టీ నాయకులు మూసీ నదిని శుభ్రం చేయడానికి సహకరించకపోగా, అడ్డగించాలని చూడటం విస్మయాన్ని కలిగిస్తుంది. మూసీ నది కృష్ణా నదికి ఉపనది. కృష్ణా నది తీరంలో కనకదుర్గ దేవాలయంతో పాటు ఇతర దేవాలయాలు ఉన్నాయి. ఇందులో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. రాజకీయాలకతీతంగా ప్రజా శ్రేయస్సు కోరి మూసీ ప్రక్షాళన చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీలైతే కేంద్ర ప్రభుత్వం నిధులను తీసుకొచ్చే విధంగా సంబంధిత నాయకులు కృషి చేస్తే ప్రజలకు మేలు చేసిన వారు అవుతారు.

### అందరిని ఒప్పించి, మెప్పించి..

ఈ ప్రాజెక్టు బహుళ ప్రయోజనాలు కలిగి ఉండి నగర ప్రజలకు మేలు చేస్తుంది. కొంతమంది ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ, ప్రభుత్వం వారిని ఒప్పించి, మెప్పించి వారికి సకల సౌకర్యాలు కల్పించాకే వారిని ఇతర ప్రాంతాలకు తరలిస్తుంది. హైడ్రాకు చట్టబద్ధత కల్పించడం ద్వారా జీహె చ్ఎంసీ 1955 చట్టంలో 374 (బి)నీ చేర్చారు. ఓఆర్ఆర్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులను కాపాడటానికి, నీటి వనరులను, మురికి కాలువలు, రోడ్లు ఇతరత్రా స్థలాల ఆక్రమణలు తొలగించడానికి అధికారాలు కట్టబెట్టింది. ప్రజలకు ఇబ్బంది కలగకుం డా అవసరమైన చోట్ల రిటైనర్ వాల్ నిర్మించడానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదే కాకుండా నగరంలో విస్తరించి ఉన్న వివిధ చెరువుల నీరు కూడా కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పరిశ్రమలు నేరుగా రసాయనాలను నీటి ప్రవాహాల్లోకి విడుదల చేస్తున్నాయి. కొన్ని పరిశ్రమలు వ్యర్థాలను బోరు బావులు తవ్వి భూగర్భంలోకి రసాయనాలను పంపిస్తున్నాయి. కావున సీపీసీబీ యంత్రాంగం మరింత కట్టుదిట్టంగా పనిచేసేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే.

### ప్రజలు సహకరించాలి!

ఒక మంచి వ్యూహాన్ని రచించి ప్రణాళిక బద్ధంగా చెత్త నిర్వహణ చేయడం ద్వారా నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చు. చెత్తను తగ్గించడం, వేరు చేయడం, రీసైక్లింగ్, తిరిగి వినియోగించడం (రీయూజ్) ద్వారా చెత్తను తగ్గించవచ్చు. అలాగే నీరుని రీట్రీట్మెంట్ చేయుటకు పిపిపి మోడల్‌లో సంస్థలను ఏర్పాటు చేసి కొత్త ఉపాధి అవకాశాలను కూడా కల్పించవచ్చు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఉత్పత్తి, వినియోగం నిరోధించుటకు చట్టపరమైన ఆంక్షలు విధించాల్సిన అవసరం ఉంది. నూతన భారీ భవన నిర్మాణాలు జరిగే చోటుల్లో ఇంకుడు గుంతలు, సెల్ఫ్ డ్రైనేజ్ క్లీనింగ్ మేనేజ్మెంట్ వ్యవస్థ ఉండేలాగా చర్యలు తీసుకోవాలి. మూసీ ప్రక్షాళనకు ప్రజలు కూడా సహకరించాల్సిన అవసరం ఉంది. ప్రజల స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించడంతోపాటు.. డ్రైనేజీలో చెత్త వేయడం ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్లపై పడేయడం వంటివి మానేయడం ద్వారా వర్షాలు వచ్చినప్పుడు.. చెత్త నది జల్లాలోకి చేరకుం డా నివారించవచ్చు. మూసీ ప్రక్షాళన ద్వారా జల జీవరాశులు నదిలో పెరగడంతో పాటు, నగర సుందరీకరణకు, మొక్కల పెంపకానికి ఈ నీరు ఉపయోగకరం అవుతుంది. మూసీ తీర ప్రాంతాల ప్రజలు అనారోగ్యం పాలవకుండా కాపాడుతుంది.

# న్యాయం కండ్లు తెరిచిందా!



'కావునలోకపుటన్యాయాలు, కాల్చే ఆకలి కూల్చే వేదన దారిద్ర్యాలూ దౌర్జన్యాలూ, పరిష్కరించే, బహిష్కరించే' మార్పేనా ఇది! న్యాయాన్ని బొమ్మను చేసి కలిగించే న్యాయం కళ్లు తెరిసిందని, చేతిలో రాజ్యాంగాన్ని సమ కూర్చుకుందని సంబరపడేందుకు సందర్భమేనా ఇది! న్యాయవాదులూ న్యాయస్థానాలూ ఉన్నాయంటేనే, వాటి అవసరం పెరుగుతున్నదంటేనే అన్యాయాలు విస్తరిస్తున్నాయని అర్థం. చాలా విషయాలలో నేడు వాటి వాటి స్వరూపాలను మార్చుకుంటున్నాయి. ఈ మార్పులు చూసి మనమంచికి జరుగుతున్నాయని అనుకోవటంలో తప్పులేదు. అయితే గమనించాల్సింది స్వభావంలో ఏమైనా మార్పులొచ్చాయా అని చూసుకోవాలి. స్వధర్మం పేరుతో అధర్మాన్ని, స్వచ్ఛత నినాదంతో దుష్టత్వాన్ని, దేశభక్తి పేరు చెప్పి ద్వేషాన్ని రగిలిస్తున్న తరుణంలో, ఏకత పేరుతో ఐక్యమత్యాన్ని విధ్వంసమొనరుస్తున్న సందర్భంలో, న్యాయమందక ఎందరో గొంతులెత్తుతున్న వేళ న్యాయదేవత కండ్లు తెరిచి న్యాయం చేస్తుందని భావించగలమా! ఇటీవల సుప్రీంకోర్టు ఆవరణలోని న్యాయమూర్తుల గ్రంథాలయంలో కొత్త న్యాయదేవతా విగ్రహం ఏర్పాటు చేయటంతో దేశంలో ఈ మార్పు వెనకాలవున్న ఉద్దేశ్యాలపైన పెద్ద చర్చ మొదలయింది. సాధారణంగా న్యాయదేవత ఒక గౌనువేసుకొని, తలవిరబోసుకుని, కండ్లకు గంతలతో, ఒక చేతిలో త్రాసు, మరో చేతిలో ఖడ్గం కలిగి ఉంటుంది. న్యాయదేవతగా ప్రపంచదేశాలలో సైతం ఈ విగ్రహం ప్రసిద్ధి. గ్రీకు పురాణాల ప్రకారం థెమిస్ అనేది న్యాయ దేవతగా చెప్పుకుంటారు. ఆమె న్యాయానికి, చట్టానికి అధికారానికీ ప్రతీక. థెమిస్ను గ్రీకుప్రజలు బాగా గౌరవిస్తారు. థెమిస్ అంటే గ్రీకుభాషలో సంప్రదాయం, చట్టం అని అర్థం. ఈజిప్టులోనూ 'మాట్' దేవతను సత్యదేవతగా పూజిస్తారు. రోమ్లో జెస్టిసియా దేవత న్యాయానికి గుర్తుగా ఉంది. ప్రపంచ దేశాలలో ఈ విగ్రహాన్ని న్యాయ స్థానా లలో వాడుతున్నారు. బ్రిటన్, ఫ్రాన్స్ మొదలైన దేశాలలో కూడా ఈ ప్రతిమనే న్యాయానికి ప్రతీకగా పెడతారు. బ్రిటీషర్స్ నుండి మనమూ కొనసాగిస్తున్నాము. చట్టానికి అందరూ సమానమని, వారి వారి రంగు, మతము, పేద, ధనిక, ప్రాంత భేదాలు లేకుండా తప్పొప్పుల ఆధారంగానే న్యాయం జరుగుతుందని, శిక్షలు విధించడం చేస్తామని చెప్పే ప్రకటనకు, కండ్లకు గంతలు ఉంటాయని వివరిస్తారు. అలాగే ఖడ్గం ధరించడం అనేది శిక్ష విధింపునకు ఉండే అధికారాన్ని సూచిస్తుంది. ఇంకా వివరణలేవో చెపుతుంటారు. ఇంతకాలం కోర్టుల్లోనూ న్యాయం జరగనపుడు న్యాయదేవత కళ్లుతెరచి చూడదని, అందుకనీ నిజాలు తెలువవనీ విమర్శ వచ్చేది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ గారి ఆదేశాల మేరకు న్యాయ దేవత రూపురూఖేలను మార్చి తయారు చేశారు. ఆ విగ్రహంలో కండ్లకు గంతలు తీసివేశారు. చేతిలో కత్తి బదులు రాజ్యాంగాన్ని పెట్టారు. త్రాసు త్రాసులాగే ఉంది. కానీ మొత్తం దేవతా రూపం భారతీకరించారు. 'న్యాయదేవత కండ్లకు గంతలు అవసరం లేదు. చట్టం ఎప్పుడూ గుడ్డిదికాదు. అది అందరినీ సమంగా చూస్తుంది. కత్తి హింసకు ప్రతీకగా కనిపిస్తుంది. కానీ న్యాయస్థానాలు రాజ్యాంగ చట్టాల మేరకు న్యాయాన్ని అందజేస్తాయి', అని జస్టిస్ చంద్ర చూడ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. వాస్తవికతలో అలా జరిగితే సంతోషమే. ఈ న్యాయవ్యవస్థలోనే మొన్న చని పోయిన ప్రొ.ఎ.ఐ సాయిబాబా తొమ్మిదేండ్లు విచారణ పేరుతో ఏ నేరం రుజువు కాకుండానే జైళ్లో మగ్గారు. హక్కుల కార్యకర్త స్టాన్స్వామి జైళ్లోనే ప్రాణాలు విడిచాడు. సాయిబాబాకు తన తల్లి మరణిస్తే, చూసేందుకు కూడా అనుమతి దొరకలేదు.కానీ అనేక దుర్మార్గాలు,హత్యలు, లైంగికదాడుల ఆరోపణలతో జైలుకెళ్లిన డేరాబాబాకు పదులసార్లు పెరోల్ దొరికిన సందర్భంలో, న్యాయదేవత విగ్రహం మారగానే న్యాయం జరుగుతుందని నమ్మటానికి అవకాశముందా? అంబేద్కర్ ఆధ్వర్యంలో నిర్మితమైన రాజ్యాంగంపైన ఏ మాత్రమూ గౌరవమూ, విశ్వాసంలేని పాలకులు, అనేక రాజ్యాంగ సవరణలకు పూనుకుని, రాజ్యాంగ మౌలిక స్వభావాన్నే మార్చివేస్తున్న వేళ, న్యాయదేవత చేతిలో రాజ్యాంగాన్ని పెట్టగానే భ్రమకు గురవుతామా! కండ్లకుగంతలు తీసిన దేవతకు నిజాల్ని చేసి తీర్పులిచ్చే ధైర్యం వస్తుందా! ఈ అసమ సమాజంలో న్యాయం ఎవరి పక్షం వహించాలో న్యాయవ్యవస్థకు ముందుగానే తెలుసు. న్యాయ చట్టాలను మార్చి, సంస్కృత పేర్లతో వాటిని పిలిచినపుడే ఏదో మార్పుకు మార్గం వేస్తున్నారని సంకేతించారు. ఇప్పుడు భారతీకరించిన మనుధర్మాన్నే న్యాయంగా తెచ్చేందుకు పూనుకునే ప్రమాదం ఉంది. అప్రమత్తంగా వేచిచూడాలి!

# తొలి అడుగు..!



పాకిస్థాన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సుకు భారత విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరుకావడం ఒక విశేషమైన పరిణామం. దాదాపు పదేళ్ళ తరువాత భారతవిదేశాంగమంత్రి పాకిస్థాన్‌లో కాలూనిన సందర్భం ఇది. షాంఘై సహకార సంస్థ సదస్సుకు పాకిస్థాన్ అతిథ్యం ఇస్తున్నది కనుక, ఈ విస్తృత వేదికలో భాగస్వామిగా, ఆ సదస్సులో పాలుపంచుకోవడానికి మాత్రమే ఆయన వెడుతున్నారు తప్ప పాకిస్థాన్‌తో రాసుకుపూసుకొనేదేమీ ఉండదని ప్రయాణానికి ఎంతో ముందుగానే జైశంకర్ పక్షాన ఆయన మంత్రిత్వశాఖ ఓ మాట చెప్పింది కూడా. ఆయన ప్రయాణం, పెద్దలతో భేటీలు ద్వైపాక్షికవ్యవహారం కాకపోవచ్చును కానీ, ఉభయదేశాల మధ్యా గడ్డకట్టుకొనిపోయిన దౌత్యసంబంధాల్లో కాస్తంత సానుకూలమైన మార్పు తీసుకురావడానికి ఆయన పర్యటన పరోక్షంగా ఉపకరించవచ్చు. సదస్సు సందర్భంగా పాకిస్థాన్‌తో విడిగా ఎటువంటి మంతనాలు, చర్చలూ ఉండవని మనం తేల్చేయడమూ, అటు పాకిస్థాన్ కూడా అదే తరహాలో ద్వైపాక్షిక చర్చలు ఉండవంటూ స్పందించడం ఒక విధంగా వాతావరణాన్ని సానుకూలం చేసింది. అన్ని అనుమానాలు, శషబిషలు పక్కనబెట్టి చక్కగా పలకరించుకొని, చేయిచేయి కలుపుకొని, కాస్తంత నవ్వుకోవడానికి ఈ పరిస్థితి అవకాశం ఇచ్చింది. వాతావరణం బాగా ఉద్రిక్తంగా ఉన్న నేపథ్యంలో, వేరొక అవసరం చేత పొరుగుదేశానికి ప్రయాణం కట్టవలసివచ్చినా కూడా దానినుంచి మిగతావారు ఊ?హించేదీ ఎక్కువే ఉంటుంది. అందువల్ల, ఈ పర్యటనకు ఏ విలువా లేదని ఉభయులూ ముందుగానే తేల్చేస్తే ఆ మేరకు ఆశతో పాటు, ప్రమాదం కూడా తగ్గుతుంది. దౌత్యసంబంధాలను కాస్తంత చక్కదిద్దుకోడానికి కొంతకాలంగా తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రచారం ఉన్న నేపథ్యంలో ఇది మరీ అవసరం. అంతవరకూ సంబంధాలు అద్భుతంగా ఉన్నాయని కాదు కానీ, జమ్మూకశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి రద్దు నిర్ణయం రెండు దేశాల మధ్యా అతిపెద్ద అగాధాన్ని సృష్టించింది. ఢిల్లీలో తన హైకమిషనర్‌ను ఉపసంహరించుకొని, తనదేశంనుంచి మనవారిని వెళ్ళగొట్టి, వాణిజ్యసంబంధాలను సైతం తెగదెంపులు చేసుకొని చాలా హడావుడి చేసింది. జమ్మూకశ్మీర్‌కు తిరిగి ఆ అధికారాలన్నీ దక్కితేనే తననుంచి ఓ మాట, ఓ పలకరింపు ఆశించాలని స్పష్టంచేసింది. మనకు మరింత దూరంగా పోయి, ద్వైపాక్షిక చర్చలను కాదనుకున్నది ఆ దేశమే. ఈ పరిస్థితుల మధ్య, వెళ్ళిన పనేదో చూసుకొని రావడం తప్ప, జయశంకర్ పర్యటనలో ఏవో విశేషాలు, అనూహ్యమైన మలుపులూ ఉంటాయని ఎవరూ ఆశించలేదు. తన ప్రసంగంలో ఉగ్రవాదం గురించి, దానిని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ తదితర దేశాల గురించి తాను చెప్పదల్చుకున్నదేదో జైశంకర్ కూడా కుండబద్దలు కొట్టేశారు. పొరుగుదేశాల సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను గుర్తించి గౌరవించుకోవడం నేర్చుకోమంటూ చైనా, పాకిస్థాన్‌కు గట్టిగానే చీవాట్లు వేశారు. ఉభయదేశాల మధ్యా దూరాన్ని పెంచుతున్న ఉగ్రవాదంతో నిజాయితీగా పోరాడాలంటూ పాకిస్థాన్‌కు హితవు చెప్పారు. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బీఆర్ఐ) మరింత విస్తరించాలనీ, హైవేలు, ఓడరేవులు, రైల్వేలైన్లతో ఆసియా నుంచి ఆఫ్రికావరకూ అంతా కళకళలాడిపోవాలని పాకిస్థాన్ ప్రధాని చైనాను ఆకాశానికి ఎత్తేస్తే, దానికి పూర్తి భిన్నమైన, విరుగుడు వ్యాఖ్యలు జైశంకర్ చేశారు. ఆర్థికం, వాణిజ్యం, పర్యావరణం తదితర అంశాలపట్ల ఆయా ప్రభుత్వాల అధికారిక వైఖరులు ఎలా ఉన్నప్పటికీ, ఈ సందర్భంగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించకపోవడం గమనార్హం. ఇటీవల ప్రతీసందర్భంలోనూ, అన్ని అంతర్జాతీయవేదికలమీదా ఆయన కశ్మీర్ ఊసులేకుండా ప్రసంగాలు చేయలేదు. అలాగే, విందు సందర్భంలో ఆయన జైశంకర్‌తో కాస్త ఎడంగా కొద్దిసేపు ముచ్చటించడం, పాకిస్థాన్ ఉప ప్రధాని, విదేశాంగమంత్రులు కూడా సుదీర్ఘసమయం మాట్లాడటం వంటివి జరిగాయి. మరోవైపు, ఎస్సీవో సదస్సుకోసం పాకిస్థాన్ వెళ్ళిన భారతదేశ పాత్రికేయులతో పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్, ఆయన కుమార్తె మరియం నవాజ్ ప్రత్యేకంగా భేటీ కావడం, జైశంకర్ పర్యటనను తొలి అడుగుగా అభివర్ణించడం విశేషం. భారతజర్నలిస్టులతో వారిరువురూ భేటీ కావడంపై పాకిస్థాన్ మీడియా సంస్థలు భిన్నంగా స్పందించాయి కూడా. సహకార సంస్థ సదస్సుకు భారతప్రధాని నరేంద్రమోదీ వచ్చివుంటే ఎంతో బాగుండేదని నవాజ్ షరీఫ్ ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్య కూడా అందరినీ ఆకర్షించింది. ఇవన్నీ చిన్నచిన్న విషయాలే అయినప్పటికీ, ఉభయదేశాల మధ్యా ఉన్న ఉక్కబోత వాతావరణాన్ని కాస్తంత ఉపశమింపచేసేందుకు ఉపకరిస్తాయి.